रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. २०-००
Price Rs.20-00
మూల్యము : రూ. 20-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | गुरुवार | १५ एप्रिल, २०२१ | फाल्गुण | खंण्ड २९ |
| No.1 | New Delhi | Thursday | 15 April, 2021 | Phalguna | Vol. 29 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 15 ఏప్రిల్, 2021 | ఫాల్గుణ | సంపుటము 29 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 13th March, 2021

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Petroleum and Natural Gas Regulatory Board Act, 2006 [Act No.19 of 2006], (2) The Integrated Goods and Services Tax Act, 2017 [Act No.13 of 2017], (3) The Goods and Services Tax (Compensation to States) Act, 2017 [Act No.15 of 2017] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు చట్టము, 2006 (2006లోని 19వ చట్టము), (2) ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 13వ చట్టము), (3) వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహారము) చట్టము, 2017 (2017లోని 15వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు చట్టము, 2006

## (2006లోని 19వ చట్టము)

[31వ తేదీ మార్చి, 2006]

ముడిచమురు మరియు సహజవాయువు ఉత్పత్తి మినహా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువును శుద్ధిచేయు, ప్రక్రియ విధానము, నిల్వ, రవాణా, పంపిణీ, మార్కెటింగు మరియు పెట్రోలియం అమ్మకమును క్రమబద్ధీకరించుటకై పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధము చేయు బోర్డును స్థాపించుట కొరకు, తద్వారా వినియోగదారుల మరియు పెట్రోలియం, పెట్రోలియం మరియు సహజవాయువుకు సంబంధించి నిర్దిష్టపరచబడిన కార్యకలాపములలో నిమగ్నమైన సంస్థల హితములను సంరక్షించేందుకు మరియు అంతరాయములు లేని మరియు పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువును దేశంలోని అన్ని భాగములకు తగినంత సరఫరా చేయుటను నిశ్చయపరచుటకు మరియు మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు మరియు దానికి సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యపు యాభై ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము - I
## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు చట్టము, 2006 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ, ప్రారంభము మరియు వర్తింపు.

(2) ఇది, యావత్ భారతదేశమునకు విస్తరించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన[1] అమలులోనికి రావలెను:

అయితే, ఈ చట్టపు వేరు వేరు నిబంధనలకు వేరు వేరు తేదీలను నియతము చేయవచ్చును మరియు ఈ చట్టము ప్రారంభమున ఏదేని అట్టి నిబంధనకుగల ఏదేని నిర్దేశమును, ఆ నిబంధన అమలులోనికి వచ్చుటకైన నిర్దేశముగా అన్వయించుకొనబడవలెను.

(4) ముడిచమురు మరియు సహజవాయువు ఉత్పత్తులు మినహా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు యొక్క శుద్ధిచేయు, ప్రక్రియ విధానము, నిల్వ, రవాణా, పంపిణీ, మార్కెటింగు మరియు అమ్మకమునకు ఇది వర్తించును.

---

1. 1 అక్టోబరు, 2007 (పరిచ్ఛేదము 16 మినహా), అధిసూచన నెం. జీ.ఎస్.ఆర్.637(ఈ) తేదీ, 1 అక్టోబరు, 2007 ద్వారా, భారత అధికారిక రాజపత్రము, అసాధారణ, భాగము-II పరిచ్ఛేదము 3(ii) చూడుము.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప,-

(ఎ) "అనుబంధ ప్రవర్తనా నియమావళి" అనగా 21వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సహజవాయువు యొక్క నిల్వ, ప్రసారణ, పంపిణీ, మార్కెటింగు మరియు అమ్మకములో నిమగ్నమైన సంస్థలను ప్రభావితంచేసే ప్రవర్తనా నియమావళి అని అర్థము;

(బి) "అపిలేటు ట్రిబ్యునలు" అనగా 30వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన అపిలేటు ట్రిబ్యునలు అని అర్థము;

(సి) "నియత దినము" అనగా 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద బోర్డు ఏర్పాటు చేయబడిన తేదీ అని అర్థము ;

(డి) "ప్రాధీకృత సంస్థ" అనగా ఒక సంస్థ-

(ఏ) 15వ పరిచ్ఛేదము క్రింద బోర్డు ద్వారా ఈ క్రింది వాటి కొరకు రిజిస్టరు చేయబడినవి, అవేవనగా-

(i) మార్కెటింగు చేయుటకు ఏదేని అధిసూచించబడిన పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు; లేదా

(ii) ద్రవీకృత సహజవాయువు టెర్మినల్లను స్థాపించుట మరియు నిర్వహించుటకు; లేదా

(బీ) 16వ పరిచ్ఛేదము క్రింద బోర్డుచే ఈ క్రింది వాటి కొరకు ప్రాధీకృతము పొందినవి, ఏవనగా-

(i) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుటకు; లేదా

(ii) నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుట;

(ఇ) "స్వీయ ద్రవీకృత పెట్రోలియం వాయువు" అనగా సాధారణంగా చుట్టూ వ్యాపించియున్న ఉష్ణోగ్రత మరియు పర్యావరణ పీడనము వద్ద వాయురూపంలో ఉన్న పెట్రోలియం నుండి పొందిన కొన్ని తేలికపాటి హైడ్రోకార్బన్‌ల మిశ్రమము. అయితే సాధారణ పీడనమును వర్తింపచేయుట ద్వారా సామాన్యముగా చుట్టూ వ్యాపించి ఉన్న ఉష్ణోగ్రత వద్ద ద్రవస్థాయికి ఘనీభవింప చేయబడినది మరియు కేంద్ర ప్రభుత్వము భారతీయ ప్రమాణాల విభాగముతో (బ్యూరో) సంప్రదించి ఆయా సమయములందు అధిసూచించునట్టి వాహనములలో ఇంధనముగా ఉపయోగించదగ్గట్టి ప్రత్యేక లక్షణములతో అనుగుణమైనది.

(ఎఫ్) "బోర్డు" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు అని అర్థము;

(జి) "భారతీయ ప్రమాణముల బ్యూరో" అనగా భారతీయ ప్రమాణముల చట్టము, 1986 (1986లోని 63వది) యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన భారతీయ ప్రమాణముల బ్యూరో అని అర్థము;

(హెచ్) "ఛైర్‌పర్సన్" అనగా 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన బోర్డు యొక్క ఛైర్‌పర్సన్ అని అర్థము;

(ఐ) "నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు" అనగా భారీ మొత్తంలో సరఫరా చేయబడు అధిక పీడనముతో ప్రధాన ప్రసారణ వనరు నుండి మధ్యతరహా పీడనం వరకు గల పంపిణీ గ్రిడ్‌కు మరియు దాని తరువాత గృహావసరాలకు, పారిశ్రామిక లేదా వాణిజ్య ప్రాంగణములకు మరియు నిర్దిష్ట భౌగోళిక ప్రాంతములో గల సీఎన్‌జీ స్టేషన్‌లకు సహజ వాయువును సరఫరా చేసే సర్వీసు పైపులకు రవాణా చేసేందుకు వాయువు పైపులైనులు మరియు సంబంధిత సాధన సామాగ్రి కలిగినట్టి అంతర్గతంగా కలుపబడిన నెట్‌వర్కు అని అర్థము;

<u>విశదీకరణ</u> : ఈ ఖండము యొక్క ప్రయోజనముల నిమిత్తము "అధిక పీడనము" మరియు "మధ్యతరహా పీడనము" అను పదబంధములు, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి అధిక పీడనము లేదా సందర్భానుసారము మధ్యతరహా పీడనము అని అర్థము.

(జె) "సామాన్య వాహనము" అనగా 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద విచక్షణారహితంగా ప్రవేశ సౌలభ్య ప్రాతిపదికపై ఆయా సమయములందు బోర్డు ప్రఖ్యానము చేయు లేదా ప్రాధికారమిచ్చు ఒకటి కంటె ఎక్కువ సంస్థల ద్వారా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు రవాణా కొరకైన పైపులైనులు అని అర్థము అయితే ఈ క్రింది వాటిని సరఫరా చేయుటకు వేయబడిన పైపులైనులు చేరియుండవు-

(i) ఒక నిర్దిష్ట వినియోగదారునికి పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు; లేదా

(ii) ముడిచమురు;

<u>విశదీకరణ</u> : ఈ ఖండము యొక్క ప్రయోజనముల నిమిత్తము ఒక కాంట్రాక్టు వాహనమును, సామాన్య వాహనముగా ఈ క్రింది సందర్భములలో పరిగణించబడవలెను.

(i) ఫర్మ్ కాంట్రాక్టులకు మించి మరియు వాటికి పైబడి మిగులు సామర్థ్యము కలిగినట్టి కాంట్రాక్టు వాహనము; లేదా

(ii) ఫర్మ్ కాంట్రాక్టు కాలావధి ముగిసినపుడు.

(కె) "సీఎన్‌జీ స్టేషను" అనగా సంపీడన సహజవాయువు అమ్మకము కొరకు సమకూర్చబడిన ఒకటి లేదా అంతకంటె ఎక్కువ వితరణ యూనిట్లు భర్తీచేయు స్టేషను అని అర్థము;

(ఎల్) "సంపీడన సహజవాయువు లేదా సీఎన్‌జీ" అనగా వాయు రూపములో 200 నుండి 250 బార్ల వరకు వ్యాపించి ఉండగల పీడనమునకు అంటే ప్రత్యేకముగా సంపీడిత వాహనములకు ఇంధనముగా ఉపయోగించే సహజవాయువు అని అర్థము;

(ఎమ్) "కాంట్రాక్టు వాహనము" అనగా 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఆయా సమయములందు బోర్డు ద్వారా ప్రఖ్యానము చేయబడి లేదా ప్రాధికారమీయబడి కనీసము ఒక సంవత్సరముపాటు ఫర్మ్ కాంట్రాక్టును పురస్కరించుకొని ఒకటి కంటె ఎక్కువ సంస్థల ద్వారా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు రవాణా కొరకైన పైపులైనులు అని అర్థము;

(ఎన్) "డీలరు" అనగా మోటారు స్పిరిట్, హైస్పీడ్ డీజిలు, సుపీరియరు కిరోసిన్ ఆయిలు, స్వీయ ద్రవీకృత పెట్రోలియం వాయువు లేదా సహజవాయువును కొనుగోలు, స్వీకరించు, నిల్వచేయు మరియు అమ్మకమునకు లేదా ఏ పేరుతో పిలువబడినప్పటికినీ చమురు కంపెనీ ద్వారా నిర్దేశింపబడిన మరియు నియమించబడిన ఒక వ్యక్తి, వ్యక్తుల అసోసియేషను, ఫర్మ్, కంపెనీ లేదా సహకార సంఘము అని అర్థము;

(ఓ) "పంపిణీదారు" అనగా సిలిండర్లలో ద్రవీకృత పెట్రోలియం వాయువును కొనుగోలు, స్వీకరించు, నిల్వచేయు మరియు వినియోగదారులకు అమ్మకమునకు లేదా ఏ పేరుతో పిలువబడినప్పటికినీ ఒక చమురు కంపెనీ ద్వారా నిర్దేశించబడిన మరియు నియమించబడిన ఒక వ్యక్తి, వ్యక్తుల అసోసియేషను, ఫర్మ్, కంపెనీ లేదా సహకార సంఘము అని అర్థము;

(పి) "వ్యక్తి లేక సంస్థ" అనగా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు రవాణా కొరకు పైపులైనులు వేయుట లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుట లేదా ద్రవీకృత సమజవాయువు టెర్మినలును స్థాపించుట మరియు నిర్వహించుటతో పాటు, పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువును శుద్ధిచేయు, ప్రక్రియా విధానము, నిల్వచేయు, రవాణా చేయు, పంపిణీ చేయు, మార్కెటింగు చేయు, దిగుమతి మరియు ఎగుమతి చేయుటకు నిమగ్నమైన లేదా నిమగ్నమైనట్లు భావించబడిన, డీలరు లేదా పంపిణీదారు మినహా, ఏ పేరుతో పిలువబడినప్పటికినీ లేదా నిర్దేశించబడిన ఒక వ్యక్తి, వ్యక్తుల అసోసియేషను, ఫర్మ్, కంపెనీ లేదా సహకార సంఘము అని అర్థము;

(క్యు) "ఉత్పత్తుల మార్పిడి" అను పదబంధమునకు సంబంధిత వ్యక్తుల లేక సంస్థల ద్వారా కుదుర్చుకొనబడిన కరారును అనుసరించి పెట్రోలియం ఉత్పత్తిని ఇచ్చుట మరియు స్వీకరించుట అని అర్థము;

(ఆర్) "హైస్పీడ్ డీజిలు" అనగా కేంద్ర ప్రభుత్వము భారతీయ ప్రమాణాల బ్యూరోతో సంప్రదించి ఆయా సమయములందు అధిసూచించునట్టిదైన సంపీడిత ఇంజనులలో నిప్పు పుట్టించు ఇంధనముగా ఉపయోగము కొరకైనట్టి ప్రత్యేక లక్షణములకు అనుగుణమైన ఏదేని హైడ్రోకార్బన్స్ తైలము (ఖనిజ కోల్జా తైలము మరియు కర్పూర తైలమునకు బదులుగా కాక) అని అర్థము;

(ఎస్) "కిరోసిన్ లేదా సుపీరియరు కిరోసిన్ ఆయిలు" అనగా కేంద్ర ప్రభుత్వము భారతీయ ప్రమాణముల బ్యూరోతో సంప్రదించి ఆయా సమయములందు అధిసూచించినట్టి ప్రత్యేక లక్షణములకు అనుగుణమైన హైడ్రోకార్బన్‌ల యొక్క మధ్యతరహా బట్టీపట్టిన మిశ్రమము అని అర్థము;

(టి) "ద్రవీకృత సహజవాయువు టెర్మినల్" అనగా ఈ క్రింది వాటి నిమిత్తము ఆవశ్యకమైన సౌకర్యములు మరియు మౌలిక సదుపాయములు-

(i) ద్రవీకృత సహజవాయువును స్వీకరించుట;

(ii) ద్రవీకృత సహజవాయువును నిల్వ చేయుట;

(iii) ద్రవీకృత సహజ వాయువును తిరిగి వాయువుగా చేయదగిన; మరియు

(iv) సౌకర్యములు గల సరిహద్దుల వెలుపలి వరకు తిరిగి వాయువుగా చేయబడిన ద్రవీకృత సహజ వాయువు రవాణా;

(యు) "ద్రవీకృత పెట్రోలియం వాయువు" అనగా ప్రొపేన్, ఐసోబ్యూటేను, సామాన్య బ్యూటేను, బ్యుటెలీన్లు లేదా సామాన్యముగా చుట్టూ వ్యాపించి ఉన్న ఉష్ణోగ్రత మరియు పర్యావరణ పీడనము వద్ద వాయురూపంలో ఉన్న ఇతర పదార్థములు కలిగివున్న తేలికపాటి హైడ్రోకార్బనుల మిశ్రమము, అయితే పీడనమును వర్తింపచేయుట ద్వారా సామాన్యముగా చుట్టూ వ్యాపించి ఉన్న ఉష్ణోగ్రత వద్ద ద్రవస్థాయికి ఘనీభవింప చేయబడినది మరియు కేంద్ర ప్రభుత్వము భారతీయ ప్రమాణముల బ్యూరోతో సంప్రదించి, ఆయా సమయములందు అధిసూచించినట్టి ప్రత్యేక లక్షణములకు అనుగుణమైనది.

(వి) "స్థానిక పంపిణీ వ్యక్తి లేక సంస్థ" అనగా నగర లేదా స్థానిక సహజ వాయువు పంపిణీ నెట్‌వర్క్ ఏర్పాటు, నిర్మించు, నిర్వహించు లేదా విస్తరింపజేయుటకు 20వ పరిచ్ఛేదము క్రింద బోర్డు ద్వారా ప్రాధీకృతమీయబడిన వ్యక్తి లేక సంస్థ అని అర్థము;

(డబ్ల్యు) "మార్కెటింగు సేవా బాధ్యతలు" అనగా-

(i) అధిసూచిత పెట్రోలియం మరియు పెట్రోలియం ఉత్పత్తుల విషయములో మారుమూల ప్రాంతములలో మార్కెటింగు మౌలిక సదుపాయములు మరియు చిల్లర విక్రయ కేంద్రములు ఏర్పాటు చేయుట;

(ii) అధిసూచిత పెట్రోలియం మరియు పెట్రోలియం ఉత్పత్తుల కనీస స్టాకును నిర్వహించుట;

(iii) సహజవాయువును వినియోగదారులకు సరఫరా చేయుటకు స్థానిక పంపిణీ వ్యక్తి లేక సంస్థ; మరియు

(iv) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి ఇతర బాధ్యతలు.

(ఎక్స్) "గరిష్ట చిల్లర ధర" అనగా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువును చిల్లర వినియోగదారులకు ఒక వ్యక్తి లేక సంస్థచే అమ్మబడు గరిష్ట నియమిత ధర అని అర్థము మరియు డీలర్లకు చెల్లించదగు స్థానిక లేదా ఇతర విధమైన అన్ని పన్నులు, సెస్సులు మరియు విధింపులు మరియు రవాణా రుసుము లేదా కమీషను చేరియుండును;

(వై) "సభ్యుడు" అనగా 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన బోర్డు యొక్క సభ్యుడు అని అర్థము మరియు సభ్యుడు (శాసనిక) మరియు ఛైర్‌పర్సన్ చేరియుందురు;

(జెడ్) "మోటారు స్పిరిట్" అనగా కేంద్ర ప్రభుత్వము, భారతీయ ప్రమాణముల బ్యూరోతో సంప్రదించి, ఆయా సమయములందు అధిసూచించునట్టిదైన నిప్పుకణము పుట్టించు ఇంజనులో ఉపయోగము కొరకైనట్టి ప్రత్యేక లక్షణములకు అనుగుణమైన ఏదేని హైడ్రోకార్బన్ తైలము (ముడి ఖనిజ తైలము మినహా) అని అర్థము;

(జెడ్ఎ) "సహజవాయువు" అనగా బోరుబావుల నుండి పొందిన వాయువు అని అర్థము మరియు ప్రథమంగా హైడ్రోకార్బసులు కలిగియుండి మరియు ఈ క్రిందివి చేరి యుండును-

(i) ద్రవరూపములో ఉండే వాయువు అనగా ద్రవీకృత సహజవాయువు మరియు తిరిగి వాయువుగా చేయబడిన ద్రవీకృత సహజవాయువు;

(ii) సంపీడన సహజవాయువు;

(iii) బహుళజాతి పైపులైను ద్వారా దిగుమతి చేయబడిన వాయువు, సీఎన్‌జీ లేదా ద్రవీకృత సహజవాయువు చేరివుండును;

(iv) సహజవాయువుగా ఉదజనితముల వాయువు నుండి పొందిన వాయువు;

(v) బొగ్గు పొరల నుండి పొందిన మిథేన్, అనగా బొగ్గు క్షేత్రపు మిథేన్, అయితే అట్టి హైడ్రోకార్బన్స్‌తో కలిసి సంభవించే హీలియమ్ చేరియుండదు;

(జెడ్‌బి) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును సజాతీయ అర్థాలను మరియు వ్యాకరణ వైరుధ్యాలలో తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(జెడ్‌సి) "అధిసూచిత పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు" అనగా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువుల సరఫరాలు నిర్వహించేందుకు లేదా పెంచుటకు లేదా వాటి న్యాయోచిత పంపిణీ కొరకు భద్రత లేదా తగినంత లభ్యత జరిగేటట్లు చూసేందుకు అవసరమని లేదా యుక్తమని సంతృప్తి చెందిన తరువాత కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు అధిసూచించవచ్చును అని అర్థము;

(జెడ్‌డి) "చమురు కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 1956 (1956లో 1వ చట్టము) క్రింద రిజిస్టరు చేయబడిన కంపెనీ అని అర్థము మరియు పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువుకు సంబంధించిన కార్యక్రమమును నిర్వహించుటకు ఏ పేరుతో పేర్కొనబడినప్పటికిని లేదా నిర్దేశించబడినప్పటికిని వ్యక్తుల అసోసియేషను, సంఘము లేదా ఫర్మ్ చేరి యుండును.

(జెడ్‌ఇ) "పెట్రోలియం" అనగా ముడిచమురు మరియు ద్రవీకృత పెట్రోలియం వాయువుతో సహా, ఏదేని ద్రవ హైడ్రోకార్బన్ లేదా హైడ్రోకార్బన్‌ల యొక్క మిశ్రమము మరియు ఏదేని ద్రవ హైడ్రోకార్బన్ కలిగియున్న ఏదేని మండే స్వభావం గల మిశ్రమము (ద్రవ, బంకగా ఉన్న లేదా ఘన) అని అర్థము మరియు 'పెట్రోలియం ఉత్పత్తి' అను పదబంధము అనగా పెట్రోలియం నుండి తయారుచేయబడిన ఏదేని ఉత్పత్తి అని అర్థము;

(జెడ్‌ఎఫ్) "పైపులైను ప్రవేశ సంహిత" అనగా 11వ పరిచ్ఛేదపు ఖండము (ఇ) యొక్క ఉప-ఖండము (ఐ) క్రింద పైపులైనులకు తృతీయ పక్ష ప్రవేశము కొరకు కార్యనిర్మాణమును స్థాపించు సంహిత అని అర్థము;

(జెడ్‌జి) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(జెడ్‌హెచ్) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద బోర్డుచే చేయబడిన వినియమములు అని అర్థము;

(జెడ్‌ఐ) "అవరోధక వ్యాపార వ్యవహారము" అనగా ఏదేని రీతిలో పోటీతత్వమును నివారించు, వక్రీకరించు లేదా నిరోధించు పరిణామము కలిగిన లేదా కలిగియుండునట్టి వ్యాపార వ్యవహారం అని అర్థము మరియు ప్రత్యేకించి,-

(i) ఉత్పత్తి విధానములో మూలధనము లేదా వనరుల ప్రవాహమును నిరోధించగల; లేదా

(ii) ధరలను లేదా బట్వాడా షరతులను తారుమారుచేయు లేదా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేధా సహజవాయువుకు సంబంధించి మార్కెట్‌లో సరఫరాల ప్రవాహమును ప్రభావితం చేయు లేదా వినియోగదారులపై విధించునట్టి రీతిలో అన్యాయమైన ఖర్చులు లేదా నిర్బంధనలపై సేవలను ప్రభావం చేయగల విధముగా వ్యాపార నిర్బంధనలు విధించుట;

(జెడ్‌జె) "చిల్లర విక్రయ కేంద్రము" అనగా మోటారు స్పిరిట్, హైస్పీడ్ డీజిలు, స్వీయ ద్రవీకృత పెట్రోలియం వాయువు లేదా సహజవాయువును అమ్మకము కొరకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడుదలచేయు పంపులు ఏర్పాటు చేసి భర్తీచేయు స్టేషను అని అర్థము మరియు ద్రవీకృత పెట్రోలియం వాయువు కొరకు పంపిణీదారుత్వము (డిస్ట్రిబ్యూటర్ షిప్పు) లేదా సుపీరియరు కిరోసిన్ ఆయిల్ లేదా సీఎన్‌జీ స్టేషన్‌ల డీలర్‌షిప్పు చేరియుండును;

(జెడ్‌కె) "చిల్లర విక్రయ సేవా బాధ్యతలు" అనగా అన్ని నిర్దిష్ట పనివేళలలో మరియు నిర్దిష్టమైన నాణ్యత, పరిమాణములలో వినియోగదారులకు సరఫరాలను నిర్వహించేందుకు డీలర్ల మరియు పంపిణీదారుల బాధ్యతలు అని అర్థము మరియు వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి సీఎన్‌జీ మరియు అట్టి ఇతర బాధ్యతలతో సహా అధిసూచిత పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు యొక్క గరిష్ట చిల్లర విక్రయ ధరను ప్రదర్శించవలెను.

(జెడ్‌ఎల్) "నియమములు" అనగా ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన నియమములు అని అర్థము;

(జెడ్‌ఎమ్) "కార్యదర్శి" అనగా బోర్డు యొక్క కార్యదర్శి అని అర్థము;

(జెడ్‌ఎన్) "రవాణా రేటు" అనగా సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము లేదా నగర లేదా స్థానిక సహజ వాయువు పంపిణీ నెట్‌వర్కుకు సంబంధించి వినియమముల ద్వారా స్థిరీకరించబడునట్టి పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు యొక్క ప్రతి యూనిట్ తరలింపు కొరకైనట్టి రేటు అని అర్థము.

## అధ్యాయము – II

## పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు

బోర్డు స్థాపన మరియు సంగమితమొనర్చుట.

3. (1) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు అని పిలువబడు ఒక బోర్డు స్థాపించబడవలెను.

(2) పైన పేర్కొనబడిన నామము ద్వారా బోర్డు, ఒక నిగమిత నికాయముగా ఉండవలెను. శాశ్వత ఉత్తరాధికారమును మరియు సామాన్య మొహరును కలిగివుండి ఈ చట్టపు నిబంధనలకు ధీనమై చర మరియు స్థిరాస్తులను ఆర్జించుటకు, కలిగివుండుటకు మరియు వ్యయనము ుటకు మరియు కాంట్రాక్టు చేసుకొనుటకు మరియు సదరు నామముతో దావాలు వేయుటకు ◦ వేయబడుటకు అధికారమును కలిగివుండవలెను.

(3) బోర్డు ఒక ఛైర్‌పర్సన్, ఒక సభ్యుడు (శాసనిక) మరియు కేంద్ర ప్రభుత్వముచే ియమించబడు మరో ముగ్గురు సభ్యులను కలిగివుండవలెను.

(4) బోర్డు యొక్క ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ యందుండవలెను మరియు హితము దృష్ట్యాను మరియు పని పరిమాణమునుబట్టియు బోర్డు తాను అవసరమని భావించునన్ని ుతీయ కార్యాలయములను ఆయా ప్రాంతములందు ఏర్పాటు చేసుకొనవచ్చును.

4. (1) పెట్రోలియం మరియు సహజవాయువు పరిశ్రమ, నిర్వహణ, విత్తీయ, న్యాయ, పాలన లేదా వినియోగదారుల వ్యవహారములకు సంబంధించిన రంగములలోని ప్రఖ్యాత ్తుల నుండి బోర్డు యొక్క ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులను కేంద్ర ప్రభుత్వము ుమించవలెను: ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యుల నియామకమునకు అర్హతలు.

అయితే, సభ్యుని (శాసనిక)గా ఈ క్రింద తెలిపిన అర్హతను కలిగివుంటేనేగాని ఏ యు నియమించబడరాదు-

(ఎ) ఉన్నత న్యాయస్థానము యొక్క న్యాయాధీశునిగా నియమించబడుటకు గల అర్హతను; లేదా

(బి) భారతీయ శాసనిక సర్వీసులో సభ్యునిగా ఉంటూ మరియు ఆ సేవలో కనీసము మూడు సంవత్సరముల పాటు గ్రేడు-I పదవిని కలిగివుండవలెను.

(2) కేంద్ర ప్రభుత్వము బోర్డు యొక్క ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులను ఎంపిక ు నిమిత్తము మరియు అపిలేటు ట్రిబ్యునలు యొక్క సాంకేతిక సభ్యుని (పెట్రోలియం యు సహజవాయువు) నియమించుట కొరకు పరిగణనలోనికి తీసుకొనదగు వ్యక్తుల ప్యానల్‌ను ారుచేయుటకు ఈ క్రింది వారితో కూడిన ఒక శోధన కమిటీని (సెర్చ్ కమిటీ) ఏర్పాటు ుచవలెను.

(i) సభ్యుడు, ఇంధనరంగం ఇన్‌ఛార్జీ ప్రణాళికా సంఘం - ఛైర్‌పర్సన్.

(ii) భారత ప్రభుత్వ కార్యదర్శి, పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ - సభ్యుడు.

(iii) భారత ప్రభుత్వ కార్యదర్శి, విత్తీయ మంత్రిత్వశాఖ, ఆర్థిక వ్యవహారముల విభాగము - సభ్యుడు

(iv) భారత ప్రభుత్వ కార్యదర్శి, వాణిజ్య ఇన్‌ఛార్జీ, వాణిజ్య మరియు పరిశ్రమ మంత్రిత్వ శాఖ - సభ్యుడు, మరియు

(v) భారత ప్రభుత్వ కార్యదర్శి, శాసన వ్యవహారముల విభాగము, న్యాయ మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ - సభ్యుడు

ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యుల పదవీకాలము, సేవా షరతులు మొదలైనవి.

5. (1) ఛైర్‌పర్సన్‌గా లేదా సభ్యునిగా ఎవరేని వ్యక్తిని నియమించుటకు ముందుగా కేంద్ర ప్రభుత్వము, అట్టి వ్యక్తికి ఛైర్‌పర్సన్‌గా లేదా ఇతర సభ్యునిగా తన కృత్యములను నిర్వర్తించుటలో ఏదేని విత్తీయపరమైన లేదా ఇతర హితము తన పదవికి భంగకరమైన విధముగా వ్యవహరించడని స్వయంగా సంతృప్తిచెందవలెను.

(2) ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులు తమ పదవిని చేపట్టిన తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధిపాటు లేదా వారి వయస్సు అరవై ఐదు సంవత్సరములు నిండునంతవరకు, వీటిలో ఏది ముందు అయితే అప్పటి వరకు పదవియందు కొనసాగవలెను.

అయితే, ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులు పునర్ నియామకమునకు అర్హులు కారు.

**విశదీకరణ :** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము ఒక సభ్యుడు ఛైర్‌పర్సన్‌గా నియమించబడినపుడు సదరు నియామకమును పునర్ నియామకముగా భావించరాదు.

(3) కేంద్ర ప్రభుత్వ, రాజ్య ప్రభుత్వ సర్వీసులోని లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాజ్య ప్రభుత్వం స్వామ్యత్వం లేదా నియంత్రణ కలిగిన అధీనస్థ సంస్థ, కార్పొరేషను లేదా కంపెనీ లేదా ఏదేని ప్రభుత్వేతర సంస్థ లేదా నిగమిత నికాయము సర్వీసులో ఉన్న ఒక వ్యక్తి, ఛైర్‌పర్సన్‌గా లేదా సందర్భానుసారము ఇతర సభ్యునిగా చేరుటకు ముందుగా అట్టి సర్వీసు నుండి రాజీనామా చేయవలెను లేదా పదవీ విరమణ చేయవలసి ఉండును.

(4) ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు సేవా షరతులు మరియు నిబంధనలు విహితపరచబడు విధముగా ఉండవలెను:

అయితే, ఛైర్‌పర్సన్ లేదా ఎవరేని ఇతర సభ్యుని జీతము మరియు భత్యములు మరియు ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు నియామకము తరువాత అతనికి నష్టదాయకంగా మార్పు చేయబడరాదు.

(5) ఛైర్‌పర్సన్ లేదా ఇతర సభ్యుడు, కేంద్ర ప్రభుత్వమునకు వ్రాతపూర్వకముగా నోటీసును సమర్పించుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చును. అట్టి రాజీనామా అంగీకరించబడిన మీదట ఛైర్‌పర్సన్ లేదా అట్టి ఇతర సభ్యుడు తన పదవిని ఖాళీ చేసినట్లు భావించవలెను.

(6) ఆ విధముగా ఛైర్‌పర్సన్ లేదా ఇతర సభ్యుడు తన పదవిని విరమించిన మీదట–

(ఎ) కేంద్ర ప్రభుత్వము లేదా ఏదేని రాజ్య ప్రభుత్వము క్రింద తదుపరి ఉపాధికి అనర్హులు; మరియు

(బి) అట్టి పదవిని విరమించిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధికి ఏదేని వాణిజ్య సంబంధిత ఉపాధిని అంగీకరించరాదు.

**విశదీకరణ :** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము, "వాణిజ్య సంబంధిత ఉపాధి" అనగా ఏదేని రంగంలోని వర్తకము, వాణిజ్య, పారిశ్రామిక లేదా విత్తీయ వ్యవహారములలో నిమగ్నుడైన వ్యక్తి యొక్క ఏదేని హోదాలో లేదా ఏజెన్సీలోని ఉపాధి అని అర్థము మరియు కంపెనీ యొక్క డైరెక్టరు లేదా ఫర్మ్ యొక్క భాగస్వామి లేదా స్వతంత్రంగా లేదా ఫర్మ్ యొక్క భాగస్వామిగా లేదా సలహాదారునిగా లేదా సంప్రదింపుదారునిగా పనిచేయుట కూడా చేరియుండును.

చైర్‌పర్సన్ యొక్క అధికారములు.

6. బోర్డు యొక్క సాధారణ పర్యవేక్షణ మరియు వ్యవహారముల నిర్వహణలోని ఆదేశములకు సంబంధించి చైర్‌పర్సన్ అధికారములను కలిగివుండవలెను మరియు బోర్డు యొక్క సమావేశములకు అధ్యక్షత వహించుటతో పాటు, బోర్డుచే ఆయనకు అప్పగించబడునట్టి బోర్డు యొక్క ఇతర అధికారములను వినియోగించుట మరియు కృత్యములను నిర్వర్తించవలెను.

చైర్‌పర్సన్ లేదా ఎవరేని ఇతర సభ్యుని పదవి నుండి తొలగింపు.

7. కేంద్ర ప్రభుత్వము ఈ క్రింది సందర్భములలో చైర్‌పర్సన్ లేదా ఎవరేని ఇతర సభ్యుని పదవి నుండి తొలగించవచ్చును-

(ఎ) అనున్ముక్త దివాలాదారునిగా న్యాయ నిర్ణయము చేయబడినపుడు; లేదా

(బి) కేంద్ర ప్రభుత్వము యొక్క అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపన చేయబడినపుడు; లేదా

(సి) సభ్యునిగా పనిచేయుటలో శారీరకముగాను లేదా మానసికముగాను అశక్తుడైనపుడు; లేదా

(డి) సభ్యునిగా తన కృత్యములను నిర్వర్తించుటలో ప్రతికూల ప్రభావము కలుగవచ్చునని భావించునదిగా విత్తీయ లేదా ఇతర హితములను ఆర్జించిన యెడల; లేదా

(ఇ) అతను పదవిలో కొనసాగుట వలన ప్రజాహితమునకు భంగకరముగా తన పదవిని దుర్వినియోగపరచినపుడు:

అయితే, సదరు ప్రయోజనము నిమిత్తము నియమించబడిన ఎవరేని వ్యక్తిచే లేదా ఏర్పాటు చేయబడిన ప్రాధికార సంస్థచే విచారణను జరిపించిన మీదటను మరియు ఈ విషయములో విహితపరచబడునట్టి ప్రక్రియను అనుసరించియు అట్టి ఆధారము లేదా ఆధారములపై అట్టి వ్యక్తిని తొలగించవలసినదని సంతృప్తిచెందిననే తప్ప కేంద్ర ప్రభుత్వము ఖండము (డి) లేదా ఖండము (ఇ) క్రింద ఏ చైర్‌పర్సన్ లేదా ఇతర సభ్యుని పదవి నుండి తొలగించరాదు.

బోర్డు యొక్క సమావేశములు.

8. (1) వినియమములచే నిబంధించబడిన విధముగా బోర్డు తన సమావేశమును అట్టి సమయములందు మరియు ఆయా ప్రదేశములందు సమావేశముకావలెను. ఆ సమావేశముల విషయములను (అట్టి సమావేశములలో కనీస సభ్యుల సంఖ్యతో సహా) అవలోకించవలెను.

(2) బోర్డు సమావేశములందు ఛైర్‌పర్సన్ లేదా ఆయన బోర్డు యొక్క సమావేశములకు హాజరు కాలేకపోయినప్పుడు, హాజరయిన సభ్యులలో అతని నియామకపు తేదీని పరిగణించుచూ అత్యంత సీనియరు సభ్యుడు సదరు సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

అయితే, సభ్యుల నియామకపు తేదీ ఒకటే అయినపుడు వయస్సులో సీనియర్ అయిన సభ్యుని ఇతర సభ్యుల కంటే సీనియర్‌గా పరిగణించబడవలెను.

(3) బోర్డు యొక్క ఏదేని సమావేశమునందలి అన్ని ప్రశ్నలకు హాజరై మరియు ఓటు చేసిన అత్యధిక సభ్యులచే నిర్ణయించబడవలెను మరియు ఓట్లు సమానముగా వచ్చిన సందర్భంలో ఛైర్‌పర్సన్ లేదా తన గైర్హాజరీలో సమావేశమునకు అధ్యక్షత వహించిన వ్యక్తికి రెండవ లేదా నిర్ణాయిక ఓటు కలిగివుండవలెను.

(4) బోర్డు యొక్క అన్ని ఉత్తర్వులు మరియు నిర్ణయములను బోర్డు యొక్క కార్యదర్శిచే లేదా ఈ విషయంలో ఛైర్‌పర్సన్‌చే తగురీతిలో ప్రాధికారమీయబడినట్టి ఎవరేని ఇతర అధికారిచే అధిప్రమాణీకరించబడవలెను.

ఖాళీలు మొదలైన వాటి వలన బోర్డు యొక్క శాసనిక చర్యలు శాసన మాన్యత లేనివిగా కాకుండుట.

9. ఈ క్రింది కారణముల వలన బోర్డు యొక్క ఏ చర్య లేదా ఏ శాసనిక చర్యను-

(ఎ) బోర్డులో ఏదేని ఖాళీ లేదా దాని ఏర్పాటులో ఏదేని లోపము ఉన్నందున; లేదా

(బి) బోర్డు సభ్యుడుగా పనిచేయుచున్న ఎవరేని వ్యక్తి యొక్క నియామకములో లోపము ఉన్నందున; లేదా

(సి) కేసు యొక్క గుణాగుణములను ప్రభావితముకాని బోర్డు యొక్క ప్రక్రియలో ఏదేని క్రమరాహిత్యము వలన

శాసనమాన్యత లేనివిగా భావించబడరాదు.

బోర్డు యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు.

10. (1) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి ఛైర్‌పర్సన్ యొక్క నియంత్రణ క్రింద అట్టి అధికారములు వినియోగించేందుకు మరియు కర్తవ్యములను నిర్వహించుటకు కేంద్ర ప్రభుత్వము బోర్డుతో సంప్రదించి ఒక కార్యదర్శిని నియమించవచ్చును:

అయితే, బోర్డు యొక్క మొదటి కార్యదర్శిని నియమించునపుడు అట్టి సంప్రదింపు అవసరము లేదు.

(2) బోర్డు తన కృత్యములను సమర్థవంతముగా నిర్వర్తించేందుకు సహాయకారిగా ఉండేందుకు ఆవశ్యకమైన ఇతర అధికారుల మరియు ఉద్యోగుల సంఖ్య, స్వభావము, వర్గములను కేంద్ర ప్రభుత్వము యొక్క ఆమోదముతో బోర్డు నిర్ధారించవచ్చును.

(3) బోర్డు యొక్క కార్యదర్శి, ఇతర అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు విహితపరచబడునట్టి విధముగా ఉండవలెను.

(4) బోర్డు, తన కృత్యములను నిర్వర్తించుటలో సహాయం చేసేందుకు వీలుగా, వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి నిబంధనలపై మరియు షరతులపై ఆవశ్యకమైనంత మంది సంప్రదింపుదారులను నియమించవచ్చును.

## అధ్యాయము - III

## బోర్డు యొక్క కృత్యములు మరియు అధికారములు

11. బోర్డు - బోర్డు యొక్క కృత్యములు.

(ఎ) సంస్థల మధ్య సరసమైన వర్తకము మరియు పోటీ పెంపొందించడం ద్వారా వినియోగదారుల హితములను సంరక్షించవలెను.

(బి) ఈ క్రింది వాటి నిమిత్తము సంస్థలను రిజిస్టరు చేయవలెను-

(i) పెట్రోలియం మరియు పెట్రోలియం ఉత్పత్తుల అధిసూచిత మార్కెట్ మరియు కేంద్ర ప్రభుత్వము యొక్క కాంట్రాక్టు బాధ్యతలకు అధ్యదీనమై, సహజవాయువు;

(ii) ద్రవీకృత సహజవాయువు టెర్మినల్ల ఏర్పాటు మరియు నిర్వహణ;

(iii) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి సామర్థ్యమునకు మించి పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువునకు నిల్వ సదుపాయముల స్థాపన;

(సి) ఈ క్రింది వాటి నిమిత్తము సంస్థలకు ప్రాధికారం ఒసగుట-

(i) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుటకు;

(ii) నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపచేయుటకు;

(డి) పైపులైనులను సాధారణ వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా ప్రఖ్యానము చేయుట;

(ఇ) వినియమముల ద్వారా ఈ క్రింది వాటిని క్రమబద్ధము చేయుట-

(i) సంస్థల మధ్య సరసమైన వర్తకము మరియు పోటీని నిశ్చయపరచుటకు సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమునకు ప్రవేశ సౌలభ్యం మరియు అందు నిమిత్తము పైపులైను ప్రవేశ సంహితను నిర్దిష్టపరచుట;

(ii) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము కొరకు రవాణ రేట్లు;

(iii) పైపులైను ప్రవేశ సంహితను అనుసరించి సంస్థల మధ్య సరసమైన వర్తకము మరియు పోటీని నిశ్చయపరచుటకు నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కుకు ప్రవేశ సౌలభ్యం కలిగించుటకు;

(ఎఫ్) అధిసూచిత పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు విషయములో–

(i) తగినంత లభ్యతను నిశ్చయపరచుట;

(ii) చిల్లర విక్రయ కేంద్రములలో వినియోగదారుల కొరకు సంస్థచే స్థిరీకరించబడిన గరిష్ట చిల్లర ధరల గురించిన సమాచారమును ప్రదర్శించుటకు నిశ్చయపరచుట;

(iii) ధరలను పర్యవేక్షించుట మరియు సంస్థల ద్వారా జరిగే అవరోధక వ్యాపార వ్యవహారమును నివారించేందుకు దిద్దుబాటు చర్యలు చేపట్టుట;

(iv) పెట్రోలియం మరియు పెట్రోలియం ఉత్పత్తుల న్యాయోచిత పంపిణీని చేకూర్చుట;

(v) చిల్లర విక్రయ కేంద్రముల కొరకు చిల్లర సేవా బాధ్యతలు మరియు సంస్థల కొరకు మార్కెటింగు సేవా బాధ్యతలు వినియమముల ద్వారా నిబంధించుట మరియు దానిని అమలుచేయుట;

(vi) రవాణా రేట్లను పర్యవేక్షించుట మరియు సంస్థల ద్వారా జరిగే అవరోధక వ్యాపార వ్యవహారమును నివారించేందుకు దిద్దుబాటు చర్య చేపట్టుట;

(జి) వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి రుసుములు మరియు ఇతర చార్జీల విధింపు;

(హెచ్) పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువునకు సంబంధించిన కార్యకలాపాలపై సమాచారము యొక్క దత్తాంశ బ్యాంకును నిర్వహించుట;

(ఐ) పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువుకు సంబంధించిన కార్యకలాపములలో పైపులైనుల నిర్మాణము మరియు నిర్వహణతో సహా, దిగువ ప్రవాహ పెట్రోలియం మరియు సహజవాయువు రంగమునకు సంబంధిచిన మౌలిక సదుపాయముల ప్రాజెక్టులలో భద్రతా ప్రమాణములతో పాటు సాంకేతిక ప్రమాణములు మరియు దాని ప్రత్యేక లక్షణములను వినియమముల ద్వారా నిబంధించుట;

(జె) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము కేంద్ర ప్రభుత్వముచే దానికి ఒసగబడునట్టి ఇతర కృత్యములను నిర్వర్తించుట.

12. (1) ఈ క్రింది వాటి విషయములో బోర్డు అధికారపరిధిని కలిగి ఉండవలెను- బోర్డు ద్వారా ఫిర్యాదులు మరియు వివాదముల పరిష్కారమునకు సంబంధించిన అధికారములు.

(ఎ) మధ్యవర్తిత్వమునకు పక్షకారులు అంగీకరించిననే తప్ప, అధ్యాయము-V యొక్క నిబంధనలను అనుసరించి, పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు శుద్ధిచేయు, ప్రక్రియా విధానము, నిల్వ, రవాణా, పంపిణీ, మార్కెటింగు మరియు అమ్మకమునకు సంబంధించి, సంస్థల మధ్య లేదా సంస్థ మరియు వివాదములకు సంబంధించిన ఎవరేని ఇతర వ్యక్తి మధ్య సంభవించిన ఏదేని వివాదమును లేదా విషయముపై న్యాయ నిర్ణయముచేసి మరియు తీర్పు ఇచ్చుట;

(బి) ఈ క్రింది విధముగా ఉల్లంఘనల విషయములో పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువుకు సంబంధించిన కార్యకలాపములకు సంబంధించి ఎవరేని వ్యక్తి నుండి ఏదేని ఫిర్యాదును స్వీకరించుట మరియు ఏదేని విచారణ మరియు దర్యాప్తును నిర్వహించుట-

(i) చిల్లర విక్రయ సేవా బాధ్యతలు;

(ii) మార్కెటింగు సేవా బాధ్యతలు;

(iii) చిల్లర విక్రయ కేంద్రాల వద్ద చిల్లర విక్రయ ధరను ప్రదర్శించుట;

(iv) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా ప్రఖ్యానము చేయబడిన పైపులైనుల షరతులు మరియు నిబంధనలకు అధ్యధీనమై లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఇతర సంస్థల కొరకు ప్రవేశ సౌలభ్యమును అనుమతించినపుడు లేదా సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా ఒక పైపులైనును వేయుటకు, నిర్మించుటకు, విస్తరింపజేయుటకు లేదా నిర్వహించుటకు ఒక సంస్థకు ఒసగబడిన ప్రాధీకృతమును మంజూరు చేయబడుటకు లేదా ఒక నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, విస్తరింపజేయుటకు లేదా నిర్వహించుటకు ఒక సంస్థకు ఒసగబడిన ప్రాధీకృతమును మంజూరు చేయబడుటకు;

(v) ఈ చట్టము యొక్క ఏదేని ఇతర నిబంధన లేదా అందు చేయబడిన నియమములు లేదా వినియమములు లేదా ఉత్తరువులు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక ఫిర్యాదును నిర్ణయించునపుడు, బోర్డు తాను ఉచితమని భావించునట్టి ఉత్తరువులను పాస్ చేయవచ్చును మరియు అట్టి ఆదేశములను జారీ చేయవచ్చును లేదా అధ్యాయము-V యొక్క నిబంధనలను అనుసరించి దర్యాప్తు కొరకు విషయవస్తువును నిర్దేశించవచ్చును.

13. (1) ఈ క్రింది విషయములకు సంబంధించి ఒక దావాను విచారణ చేయునపుడు, ఈ చట్టము క్రింద బోర్డు తన కృత్యములను నిర్వర్తించునపుడు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908, (1908లోని 5వది) క్రింద సివిలు న్యాయస్థానములో విహితపరచబడిన అధికారములకు సమానమైన అధికారములనే కలిగివుండవలెను. అవేవనగా:- బోర్డు యొక్క ప్రక్రియ.

(ఎ) ఏ వ్యక్తినైనను సమనుచేయుట మరియు హాజరు అగునట్లు చూచుట మరియు అతనిచే ప్రమాణము చేయించి విచారించుట;

(బి) భారత సాక్ష్య చట్టము, 1872 (1872లో 1వది) యొక్క పరిచ్ఛేదములు 123 మరియు 124కు అధ్యధీనమై, ఏదేని కార్యాలయము నుండి ఏదేని పబ్లికు రికార్డును లేదా దస్తావేజును లేదా అట్టి రికార్డు లేదా దస్తావేజు యొక్క నకలును అభ్యర్థించునపుడు మరియు అట్టి దస్తావేజులను సమర్పించుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యమును స్వీకరించుటకు;

(డి) సాక్షులను లేదా దస్తావేజులను విచారణ జరిపేందుకు కమీషనులను జారీచేయుట;

(ఇ) ఒక దరఖాస్తులో వ్యతిక్రమణ చేసినందుకు బర్తరఫు చేయుట లేదా ఏకపక్షీయంగా దానిపై నిర్ణయము తీసుకొనుట;

(ఎఫ్) ఒక దరఖాస్తులో వ్యతిక్రమణ చేసినందుకు ఏదేని ఉత్తరువును బర్తరఫు చేసినచో లేదా ఏకపక్షీయంగా పాస్‌చేసిన ఏదేని ఉత్తరువు;

(జి) మధ్యకాలీన పరిహారమును మంజూరు చేయుటకు;

(హెచ్) తన నిర్ణయమును పునర్విలోకనము చేయునపుడు; మరియు

(ఐ) విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(2) భారత శిక్షాస్మృతి (1860లోని 45వది) యొక్క పరిచ్ఛేదములు 193, మరియు 228 యొక్క అర్థము లోపల మరియు 196వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము, బోర్డు సమక్షమున గల ప్రతి శాసనిక చర్య న్యాయిక శాసనిక చర్యగా భావించబడవలెను మరియు క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 (1974లోని 2వది) యొక్క 195వ పరిచ్ఛేదము మరియు అధ్యాయము–XXVI యొక్క ప్రయోజనముల నిమిత్తము బోర్డును సివిలు న్యాయస్థానముగా భావించబడవలెను.

(3) బోర్డు, సహజసిద్ధ న్యాయ సూత్రముల ద్వారా మార్గదర్శకము చేయబడవలెను మరియు ఈ చట్టపు ఇతర నిబంధనలకు మరియు అందు చేయబడిన నియమములకు అధ్యధీనమై దాని వ్యాపారమును నిర్వహించు స్థలములతో పాటు సొంత ప్రక్రియను క్రమబద్ధము చేసుకొను అధికారములను కలిగివుండవలెను.

## అధ్యాయము – IV

## రిజిస్ట్రీకరణ మరియు ప్రాధికారమొసగుట

రిజిస్టరు.

14. (1) ఈ చట్టపు ప్రయోజనముల కొరకు, సంస్థల యొక్క వివరములను కలిగి ఉన్నటువంటి పెట్రోలియం మరియు సహజవాయువు రిజిస్టరు అని పిలువబడే ఒక రిజిస్టరును బోర్డు యొక్క ప్రధాన కార్యాలయము వద్ద ఏర్పాటు చేయబడి ఉండవలెను. అందు–

(ఎ) ఈ క్రింది వాటిని రిజిస్టరు చేయుట కొరకు-

(i) అధిసూచిత పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువును మార్కెటింగు చేయు నిమిత్తము; లేదా

(ii) ద్రవీకృత సహజవాయువు టెర్మినళ్ళ స్థాపన మరియు నిర్వహణ; లేదా

(iii) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి సామర్థ్యమునకు మించిన పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు నిల్వచేయు సదుపాయములను ఏర్పాటు చేయుట; లేదా

(బి) ఈ క్రింది వాటి కొరకు ప్రాధికారమీయబడిన-

(i) సామాన్య వాహనమును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుట; లేదా

(ii) వినియమముల ద్వారా బోర్డుచే నిబంధించబడునట్టి విధముగా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుట.

(2) బోర్డుచే నిర్వహించబడదగియుండునట్టి మరియు బోర్డుచే ప్రాధికారమీయబడినట్టి అధికారిచే ధ్రువీకరించబడిన, రిజిస్టరులోని ఏదేని నమోదు యొక్క నకలు ప్రతిని తదుపరి రుజువును లేదా అసలును సమర్పించవలసివుండని విధముగా అన్ని న్యాయస్థానములు మరియు అన్ని శాసనిక చర్యలలో సాక్ష్యముగా అనుమతించదగి ఉండవలెను.

(3) ప్రజలు తనిఖీచేసుకొను నిమిత్తము రిజిస్టరును బోర్డు ప్రధాన కార్యాలయము వద్ద బహిరంగపరచవలెను.

(4) బోర్డుకు దరఖాస్తు చేసుకొని మరియు బోర్డుచే వినియమములచే నిర్ధారించబడునట్టి రుసుము చెల్లింపుచేయుట ద్వారా ఎవరేని వ్యక్తి, రిజిస్టరులోని ఏదేని నమోదు యొక్క ధ్రువీకృత ప్రతిని పొందవచ్చును.

సంస్థల యొక్క రిజిస్ట్రీకరణ.

15. (1) ఈ క్రింది వాటిని పొందగోరు ప్రతి సంస్థ -

(ఎ) ఏదేని అధిసూచిత పెట్రోలియం లేదా పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువును మార్కెటింగు చేయుటను; లేదా

(బి) ద్రవీకృత సహజవాయువు టెర్మినల్‌ను స్థాపన చేయుట లేదా నిర్వహణ చేయుట; లేదా

(సి) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి సామర్థ్యమునకు మించినట్టి పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువును నిల్వచేయు సదుపాయములను ఏర్పాటు చేయుట-

మరియు విహితపరచబడునట్టి అర్హతా షరతులను పాటించుట ద్వారా, ఈ చట్టము క్రింద రిజిస్ట్రీకరణ కొరకు బోర్డుకు దరఖాస్తు చేసుకొనవలెను:

అయితే, నియత దినమునకు అవ్యవహిత పూర్వము ఖండము (ఎ) లేదా ఖండము (బి) లేదా ఖండము (సి)లో నిర్దేశించబడినట్టి ఏదేని కార్యకలాపమును నెరవేర్చుచున్న ఏదేని సంస్థ ఈ చట్టము క్రింద ఎట్టి రిజిస్ట్రీకరణ చేసుకొనవలసిన అవసరం ఉండదు. అయితే, నియత దినము నుండి ఆరు మాసములలోపల అట్టి కార్యకలాపమును గురించి బోర్డుకు సమాచారమును అందజేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రీకరణ కొర్కైన ప్రతి దరఖాస్తు వినియమముల ద్వారా బోర్డుచే నిర్ధారించబడునట్టి ప్రరూపములోను మరియు రీతిలోను ఉండవలెను మరియు అట్టి రుసుమును జతపరచవలెను.

(3) బోర్డు, తాను నిర్దిష్టపరచునట్టి షరతులు మరియు నిబంధనలకు అధ్యధీనమై అట్టి విచారణ జరిపిన మీదట, ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) లేదా ఖండము (బి) లేదా ఖండము (సి)లో నిర్దేశించబడినట్టి కార్యకలాపమును ప్రారంభించి మరియు నిర్వహించుటకు సంస్థకు అనుమతిస్తూ రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును మంజూరు చేయవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద మంజూరు చేయబడిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి రీతిలో బోర్డు ఉత్తరువు ద్వారా తాత్కాలిక నిలుపుదల చేయవచ్చును లేదా రద్దు చేయవచ్చును:

అయితే, సంబంధిత సంస్థకు విన్నవించుకొనుటకు తగిన అవకాశమునిచ్చిననే తప్ప, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఎట్టి ఉత్తరువును చేయరాదు.

ప్రాధికార మొసగుట.

16. ఏ సంస్థయు-

(ఎ) సామాన్య వాహనముగా లేదా కాంట్రాక్టు వాహనముగా ఏదేని పైపులైనును వేయరాదు, నిర్మించరాదు, నిర్వహించరాదు లేదా విస్తరింపజేయరాదు;

(బి) ఈ చట్టము క్రింద ప్రాధికారమును పొందకుండా ఏదేని నగర లేదా స్థానిక సహజ వాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయరాదు, నిర్మించరాదు, నిర్వహించరాదు లేదా విస్తరింపజేయరాదు:

అయితే, ఒక సంస్థ,-

(i) సామాన్య వాహనముగా లేదా కాంట్రాక్టు వాహనముగా ఏదేని పైపులైనును ఏర్పాటు చేసిన, నిర్మించిన, నిర్వహించిన లేదా విస్తరింపజేసినపుడు; లేదా

(ii) ఏదేని నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేసిన, నిర్మించిన, నిర్వహించిన లేదా విస్తరింపజేసినపుడు,

నియత దినమునకు అవ్యవహిత పూర్వము ఈ అధ్యాయపు నిబంధనలకు అధ్యధీనమై అట్టి ప్రాధికార మొసగినట్లుగానే భావించబడవలెను, అయితే దాని ఉద్దేశ్యము లేదా వాడుకలో ఏదేని మార్పు చేసినపుడు బోర్డుచే మంజూరు చేయబడిన ప్రత్యేక ప్రాధీకృత మొసగబడవలసి ఉండును.

17. (1) సామాన్య వాహనముగా లేదా కాంట్రాక్టు వాహనముగా ఒక పైపులైనును వేయుచున్న, నిర్మించుచున్న, నిర్వహించుచున్న లేదా విస్తరింపజేయుచున్న లేదా వేయదలచిన, నిర్మించదలచిన, నిర్వహించదలచిన లేదా విస్తరింపజేయదలచిన ఒక సంస్థ ఈ చట్టము క్రింద ప్రాధికార మొసగుటకు బోర్డుకు వ్రాతపూర్వకమైన దరఖాస్తు చేసుకొనవలెను: ప్రాధికారమొసగుటకు దరఖాస్తు.

అయితే, నియత దినమునకు ముందు ఎప్పుడైనను, కేంద్ర ప్రభుత్వముచే ప్రాధికారమీయబడి ఏదేని పైపులైనును సామాన్య వాహనముగా లేదా కాంట్రాక్టు వాహనముగా వేయుచున్న, నిర్మించుచున్న, నిర్వహించుచున్న లేదా విస్తరింపచేయుచున్న ఒక సంస్థ, నియత దినము నుండి ఆరు మాసములలోపల అట్టి కార్యకలాపముల వివరములను బోర్డుకు సమర్పించవలెను.

(2) ఒక నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుచున్న, నిర్మించుచున్న, నిర్వహించుచున్న లేదా విస్తరింపజేయుచున్న లేదా ఏర్పాటు చేయదలచిన, నిర్మించదలచిన, నిర్వహించదలచిన లేదా విస్తరింపజేయదలచిన ఒక సంస్థ, ఈ చట్టము క్రింద ప్రాధికారమొసగుటకు వ్రాతపూర్వకమైన దరఖాస్తును చేసుకొనవలెను:

అయితే, నియత దినమునకు ముందు ఎప్పుడైనను కేంద్ర ప్రభుత్వముచే ప్రాధికారమీయబడి, ఏదేని నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుచున్న, నిర్మించుచున్న, నిర్వహించుచున్న లేదా విస్తరింపజేయుచున్న ఒక సంస్థ, నియత దినము నుండి ఆరు మాసముల లోపల అట్టి కార్యకలాపముల వివరములను బోర్డుకు సమర్పించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రతి దరఖాస్తు బోర్డు, వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను మరియు అట్టి రుసుముతో జతపరచబడి ఉండవలెను.

(4) ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై మరియు కేంద్ర ప్రభుత్వముచే నిబంధించబడునట్టి ప్రమాణములు మరియు విధానపరమైన మార్గ దర్శకములకు సంగతముగా ఉండే విధముగా, బోర్డు తనకు చేయబడిన దరఖాస్తును తాను ఉచితమని భావించునట్టి ఏవేని సవరణలు లేదా షరతులకు అధ్యధీనమై, తిరస్కరించవచ్చును లేదా అంగీకరించవచ్చును.

(5) ఒక దరఖాస్తును తిరస్కరించునపుడు లేదా షరతు పూర్వకముగా అంగీకరించునపుడు అట్టి తిరస్కరణ లేదా సందర్భానుసారము షరతు పూర్వకమైన అంగీకారమునకు గల ఆధారములను బోర్డు వ్రాతమూలకముగా రికార్డు చేయవలెను.

దరఖాస్తుల యొక్క ప్రచారము/ప్రకటన.

18. అధిసూచిత పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు లేదా ద్రవీకృత సహజవాయువు టెర్మినల్ స్థాపించు మరియు నిర్వహించు లేదా వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి సామర్థ్యమునకు మించి పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు కొరకు నిల్వ సదుపాయములు ఏర్పాటు చేయుటకు, మార్కెటింగు నిమిత్తము రిజిస్ట్రీకరణ కొరకైన దరఖాస్తును సంపూర్తిగా లేదా షరతులు లేదా పరిమితులకు అధ్యధీనమై అంగీకరించవచ్చును, వినియమముల ద్వారా నిబంధించబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను అట్టి ఆమోదమును సాధ్యమైనంత వెంటనే బోర్డు ప్రజలకు తెలియజేయవలెను.

ప్రాధికార మొసగుటకు మంజూరు.

19. (1) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు స్వీకరించిన ప్రాధికారమొసగుట కొరకైన దరఖాస్తు ఆధారంగా గాని లేదా స్వయంగా గాని బోర్డు ఒక అభిప్రాయమును రూపొందించుకొని సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమును రెండు నిర్దిష్ట ప్రదేశముల మధ్య ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరించుట, నిర్దిష్ట భౌగోళిక ప్రాంతములలో నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుట అవసరమని లేదా ఉపయుక్తమని భావించినపుడు బోర్డు అట్లు చేయుటకు గల తన ఉద్దేశ్యమునకు విస్తృత ప్రచారము చేసి మరియు అట్టి పైపులైను వేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు హితము కలిగిన పక్షకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానించవచ్చును.

(2) అట్టి కార్యకలాపముల కొరకు వినియమములచే నిర్దిష్టపరచబడినట్టి విధముగా నిష్పక్షపాతముగాను మరియు పారదర్శకమైన రీతిలో బోర్డు ఒక సంస్థను ఎంపిక చేయవచ్చును.

సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము మరియు నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు మొదలైన వాటిని గురించి ప్రఖ్యానము చేయుట.

20. (1) పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు రవాణా కొరకు అస్థిత్వములోనున్న పైపులైనును లేదా నగర లేదా స్థానికంగా అస్థిత్వములోనున్న సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా ప్రఖ్యానము చేయుటకు లేదా అట్టి పైపులైను లేదా నెట్‌వర్కును క్రమబద్ధీకరించుటకు లేదా ప్రవేశ సౌలభ్యము కలిగించుట అవసరమని లేదా ఉపయుక్తమని బోర్డు భావించినపుడు అట్లు చేయుటకు గల దాని ఉద్దేశ్యమును విస్తృత ప్రచారముచేసి మరియు అట్టి నిర్ణయము వలన ప్రభావితంకాగల వ్యక్తులందరి మరియు సంస్థలన్నింటి నుండి నిర్దిష్ట సమయంలోపల ఆక్షేపణలను మరియు సూచనలను బోర్డు ఆహ్వానించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) నిమిత్తము, పైపులైను లేదా నెట్‌వర్కును సొంతంగా కలిగివున్న సంస్థకు, విన్నవించుకొనుటకు బోర్డు అవకాశమును ఒసగవలెను మరియు పైపులైను లేదా నెట్‌వర్కు సామాన్య వాహనము లేదా ఒప్పంద వాహనముగా ప్రఖ్యానము చేయుటకు దానికి అధ్యధీనమైన షరతులు మరియు నిబంధనలను నిర్ణయించవలెను మరియు అది ఉచితమని భావించినపుడు ప్రజాహితమును, పోటీపడగల రవాణా రేట్లను మరియు మొదటి వినియోగపు హక్కు విషయంలో అట్టి ఉత్తర్వులను పాస్ చేయవలెను.

(3) 19వ పరిచ్ఛేదము మరియు ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)ల క్రింద వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడిన ప్రక్రియను పాటించిన తరువాత బోర్డు అధిసూచన ద్వారా-

(ఎ) పైపులైను లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును సామాన్య వాహనముగా లేదా కాంట్రాక్టు వాహనముగా ప్రఖ్యానము చేయవచ్చును; లేదా

(బి) ఒక పైపులైనును సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా వేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు ఒక సంస్థకు ప్రాధికారమీయవచ్చును; లేదా

(సి) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమునకు లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కుకు ప్రవేశ సౌలభ్యమును అనుమతించవచ్చును; లేదా

(డి) నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు ఒక సంస్థకు, ప్రాధికారమీయవచ్చును.

(4) ఒక నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు బోర్డు అట్టి అనేక సంవత్సరముల కొరకు ప్రత్యేకమైన కాలావధిని నిర్ణయించి దానిచే చేయబడిన వినియమములచే నిబంధించబడిన సూత్రముల ననుసరించి వినియోగదారుల హితమును పూర్తిగా సంరక్షిస్తూ పారదర్శకమైన రీతిలో ఉత్తర్వు ద్వారా నిర్ధారించబడవలెను.

(5) ఈ పరిచ్ఛేదము నిమిత్తము పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు దేశమంతటా సంస్థల మధ్య పోటీతత్వమును పెంపొందించడానికి, నిష్ఫలమైన పెట్టుబడిని నివారించడానికి, సరఫరాలను నిర్వహించేందుకు లేదా పెంచుటకు లేదా న్యాయోచిత పంపిణీ కొరకు భద్రత లేదా తగినంతగా వాటి లభ్యత జరిగేటట్లు చూసేందుకు మరియు ఈ పరిచ్ఛేదము క్రింద తన కృత్యములను నిర్వర్తించేందుకు వినియమముల ద్వారా బోర్డుచే నిర్ధారించబడునట్టి సూత్రముల ననుసరించి బోర్డు మార్గదర్శకములను చేయవలెను.

మొదటి వినియోగపు హక్కు మొదలగునవి.

21.(1) పెట్రోలియం మరియు పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు పైపులైనులు వేయుట, నిర్మించుట, నిర్వహించుట లేదా విస్తరింపజేయుట లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటుచేయు, నిర్మించు, నిర్వహించు లేదా విస్తరింపజేయు సంస్థ దాని సొంత ఆవశ్యకముల కొరకు మొదటి వినియోగపు హక్కును కలిగివుండవలెను మరియు దేశమంతటా పెట్రోలియం మరియు పెట్రోలియం ఉత్పత్తుల లభ్యత మరియు మార్కెటింగులో సముచిత పోటీ యొక్క అవసరములను నిర్ధారిస్తూ, బోర్డు 20వ పరిచ్ఛేదము క్రింద ప్రఖ్యానము జారీ చేయబడిన తరువాత సంస్థల మధ్య మిగులు సామర్థ్యమును వినియోగించుకొనవలెను.

అయితే, సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము ఆధారంగా సహజ వాయువు మార్కెటింగు మరియు పైపులైను వేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు రెండింటి కార్యకలాపములలో నిమగ్నమైన సంస్థ విషయంలో సహజవాయువు రవాణా కొరకు వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి అనుబంధ ప్రవర్తనా నియమావళిని పాటించవలెనని బోర్డు అట్టి సంస్థలను కోరవలెను మరియు బోర్డుచే అనుమతింపబడునట్టి కాలావధిలోపల అట్టి సంస్థ పైపులైనుల స్వామ్యత్వముతోపాటు సహజవాయువు మార్కెటింగు మరియు రవాణా కార్యకలాపములను వేరు చేయవలసినదని బోర్డు కోరవచ్చును మరియు సదరు కాలావధిలో మాత్రమే సదరు సంస్థ మొదటి వినియోగపు హక్కును కలిగివుండవలెను.

(2) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా వినియోగించినందుకు నిర్వహించడానికి ప్రాధికారము పొందనట్టి సంస్థ దానిని నిర్వహించు ప్రాధికారమీయబడిన సంస్థకు రవాణా రేటును చెల్లించవలెను.

(3) సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనముగా ఒక పైపులైనును వేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు ప్రాధికారమీయబడిన ఒక సంస్థ, ప్రాధికారమొసగుటకు సంబంధించి, ఏదేని హక్కును అతిక్రమించినందుకు, నివారించడానికి లేదా నష్టపరిహారమును తిరిగి రాబట్టుకొనుటకు, బోర్డు సమక్షమున శాసనిక చర్యలను ప్రారంభించేందుకు హక్కు కలిగి ఉండవలెను.

**విశదీకరణ :** ఈ ఉప-పరిచ్ఛేదపు నిమిత్తము "ఏదేని హక్కు అతిక్రమణ" అనగా సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనములో లేదా ప్రాధికారము పొందిన సంస్థకు ప్రతికూల ప్రభావము కలుగునట్లు జోక్యము చేసుకొని ఎవరేని వ్యక్తిచే ఏదేని పనిని చేయుట అని అర్థము.

రవాణా ధరల పట్టిక.

22.(1) ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, బోర్డు సామాన్య వాహనములు లేదా కాంట్రాక్టు వాహనములు లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు కొరకు రవాణా ధరల పట్టికలను మరియు అట్టి ధరల పట్టికలను నిర్ధారించవలసిన రీతిని వినియమముల ద్వారా బోర్డు విధించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) నిమిత్తము, ఈ క్రింది వాటి ద్వారా బోర్డు మార్గదర్శకమును చేయబడవలెను, అవేవనగా:-

(ఎ) పోటీని, సమర్థతను, వనరుల ఆర్థిక వినియోగము, మంచి నిర్వహణ మరియు అభిలషణీయమైన పెట్టుబడులను ప్రోత్సహించే కారకములు;

(బి) వినియోగదారుల హితమును సంరక్షించుట మరియు అదే సమయములో సబబైన రీతిలో రవాణా చార్జీలను వసూలు చేయుట;

(సి) నిర్వహణలో సమర్థతకు పారితోషికములు అందజేయుటకు సూత్రములు;

(డి) సంపీడకములు, పంపులు, మీటరింగు యూనిట్లు, నిల్వ మరియు అటువంటి వాటికి సంబంధించిన సామాన్య వాహనములు లేదా కాంట్రాక్టు వాహనములకు సంబంధించినటువంటి మౌలిక సదుపాయములు;

(ఇ) సేవల వెలపై ఆధారపడి గణన చేయబడిన నిర్దేశపు ధరల పట్టిక మీద సర్వేగుర్తు, అంతర్గత రిటర్ను రేటు, ప్రస్తుత నికర విలువ లేదా రవాణాలో ప్రత్యామ్నాయ పద్ధతి;

(ఎఫ్) సామాన్య వాహనము, కాంట్రాక్టు వాహనము మరియు నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్క్‌కు వర్తించే కేంద్ర ప్రభుత్వ విధానము.

ప్రాధికార మొసగుటను తాత్కాలిక నిలుపుదల చేయుట లేదా రద్దు చేయుట.

23. వ్యధిత పక్షము దరఖాస్తుచేసిన మీదట లేదా స్వయంగా ప్రతిపాదన ద్వారా, 19వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేయబడిన ప్రాధికార మొసగబడిన సంబంధిత సంస్థ, ప్రాధికార మొసగుట కొరకైన ఏవేని షరతులను పాటించుటలో వైఫల్యము చెందినదని బోర్డు సంతృప్తి చెందినయెడల, అట్టి సంస్థకు ఆకర్ణించుకొనుటకు అవకాశము ఇచ్చిన మీదట, బోర్డు తాను ఉచితమని భావించునట్టి కాలావధిపాటు ప్రాధికార మొసగుటను తాత్కాలిక నిలుపుదల చేయవచ్చును లేదా ప్రాధికార మొసగుటను రద్దు చేయవచ్చును.

అయితే, ప్రాధికారమీయబడిన సంస్థ తరచుగా, వినియోగదారుల హితములకు భంగకరమైన రీతిలో ప్రవర్తిస్తున్నట్లు బోర్డు అభిప్రాయపడినయెడల, తదుపరి సదరు సంస్థకు విన్నవించుకొనుటకు అవకాశము ఇచ్చుటకు అధ్యధీనమై వెనువెంటనే ప్రాధికారమొసగుట యొక్క తాత్కాలిక నిలుపుదల కొరకు చర్య తీసుకొనవచ్చును. అటు తరువాత ఆ విధముగా తీసుకున్న చర్యను ధృడపరచబడవచ్చును లేదా ప్రతిసంహరణ చేయబడవచ్చును.

## అధ్యాయము - V

## వివాదముల పరిష్కారము

బోర్డు వివాదములను పరిష్కరించుట.

24. (1) సంస్థల మధ్య లేదా ఒక సంస్థ లేదా ఎవరేని ఇతర వ్యక్తి మధ్యగల కరారులలో మధ్యవర్తిత్వమునకు ఇతర విధముగా ఏమి ఉన్నప్పటికిని సంస్థల మధ్య లేదా ఒక సంస్థ మరియు ఎవరేని ఇతర వ్యక్తి మధ్య ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశించబడిన విషయములకు సంబంధించి ఏదేని వివాదము సంభవించినపుడు అట్టి వివాదము చైర్‌పర్సన్‌చే నామనిర్దేశము చేయబడునట్టి ఒక సభ్యుడు (శాసనిక) మరియు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు గల ధర్మాసనము ద్వారా నిర్ణయించబడవలెను:

అయితే, ధర్మాసనము యొక్క సభ్యులు ఏదేని ఒక అంశము లేదా అంశములలో భేదాభిప్రాయములు కలిగిఉన్నపుడు, మరియు ఏ అంశము లేదా అంశములలో వారు భేదాభిప్రాయములు కలిగివున్నారో తెలియచేయవలెను మరియు అట్టి అంశము లేదా అంశములను, ధర్మాసనము యొక్క సభ్యుడు కానట్టి ఇతర సభ్యునికి ఆకర్షణ నిమిత్తము నిర్దేశించవలెను, ఆ సభ్యుని అభిప్రాయమును అనుసరించి అట్టి అంశము లేదా అంశములను నిర్ణయించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన ధర్మాసనము, నియత దినమున మరియు అప్పటి నుండి, ఈ క్రింది వాటికి సంబంధించి ఏదేని విషయముపై సివిలు న్యాయస్థానముచే వినియోగించబడునట్టి అన్ని అధికారిత పరిధులను, అధికారములను మరియు ప్రాధికారమును సదరు ధర్మాసనము కలిగివుండవలెను–

(ఎ) సంస్థల ద్వారా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువును శుద్ధిచేయుట, ప్రక్రియ విధానము, నిల్వ, రవాణా మరియు పంపిణీ;

(బి) సంస్థలచే వినియోగదారులకు చేయబడు సేవా నాణ్యత మరియు సరఫరా భద్రతతోపాటు పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు మార్కెటింగు మరియు విక్రయము; మరియు

(సి) 15వ పరిచ్ఛేదము లేదా 19వ పరిచ్ఛేదము క్రింద బోర్డుచే జారీ చేయబడిన రిజిస్ట్రీకరణ లేదా ప్రాధికారమొసగుట.

(3) సివిలు ప్రక్రియాస్మృతి, 1908 (1908లోని 5వది)లో ఏమి ఉన్నప్పటికిని, నియత దినమున లేదా అటుపిమ్మట ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశించబడిన విషయములను నిర్ణయించుటకు బోర్డు అధికారము కలిగివుండవలెను.

ఫిర్యాదులను దాఖలు చేయుట.

25. (1) ఈ చట్టపు నిబంధనల అమలు వలన ఉత్పన్నమయ్యే ఏదేని విషయముపై సంస్థలకు సంబంధించిన లేదా సంస్థల మధ్య విషయములపై ఎవరేని వ్యక్తి ద్వారా బోర్డు సమక్షమున ఫిర్యాదు దాఖలు చేయబడవచ్చును.

అయితే, వినియోగదారుని రక్షణ చట్టము, 1986 (1986లో 68వది) క్రింద వినియోగదారుని వివాదముల నివారణ ఫోరమ్ సమక్షమున నిర్వహించబడే వైయక్తిక వినియోగదారుల ఫిర్యాదులను బోర్డు చేపట్టదు. అయితే అట్టి ఫోరమ్ ద్వారా ఆకర్షించబడి మరియు పరిష్కరించబడవలెను.

**విశదీకరణ:** ఈ ఉప-పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము "వినియోగదారుని వివాదముల నివారణ ఫోరమ్" అనగా వినియోగదారుని రక్షణ చట్టము, 1986 (1986లోని 68వది) యొక్క నిబంధనల క్రింద ఏర్పాటు చేయబడిన జిల్లా ఫోరమ్, రాజ్య కమీషను లేదా సందర్భానుసారముగా జాతీయ కమీషను అని అర్థము.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ప్రతి ఫిర్యాదు, ఏదేని చర్య లేదా ప్రవర్తన ద్వారా ఉల్లంఘన జరిగిన దానికి అభియోగం నడుపు తేదీ నుండి అరవై దినములలోపల దాఖలు చేయబడవలెను మరియు వినియమములచే నిబంధించబడునట్టి ప్రరూపములో ఉండవలెను మరియు అట్టి రుసుము జతచేయబడవలెను:

అయితే, ఆ కాలావధి లోపల ఫిర్యాదు దాఖలు చేయలేకపోవుటకు తగినంత కారణము గలదని బోర్డు సంతృప్తిచెందినపుడు, సదరు కాలావధి ముగిసిన తరువాత కూడా అట్టి దరఖాస్తును బోర్డు చేపట్టవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఫిర్యాదును స్వీకరించిన మీదట, సంబంధిత సంస్థ లేదా సంస్థలకు వ్యతిరేకంగా ప్రథమ దృష్ట్యా నమ్మదగే కేసుపై ముప్పది దినములలోపల బోర్డు నిర్ణయము చేయవలెను మరియు ఆ విషయంలో స్వయంగా విచారణ చేపట్టవచ్చును లేదా ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు కొరకు ఆ విషయమును, అధికారిక పరిధి కలిగిన దర్యాప్తు అధికారికి నిర్దేశించవలెను మరియు ఆ విషయమును అట్టి దర్యాప్తు అధికారికి నిర్దేశించినపుడు దర్యాప్తు అధికారి నుండి నివేదిక అందిన మీదట 27వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రిందికి వచ్చు విషయము అయినచో ఫిర్యాదును వివాదముగా ఆకర్షించి మరియు పరిష్కరించవలెను మరియు ఏదేని ఇతర కేసు విషయములో అట్టి ఉత్తరువులు పాస్ చేయవచ్చును మరియు తాను ఉచితమని భావించునట్టి ఆదేశములను జారీ చేయవచ్చును.

(4) ఈ చట్టము యొక్క నిబంధనల అమలువలన ఉత్పన్నమయ్యే విషయములో దర్యాప్తుచేయుట అవసరమని కేంద్ర ప్రభుత్వము భావించినపుడు, దానిని బోర్డుకు నిర్దేశించవలెను మరియు అట్టి నిర్దేశము బోర్డుకు చేయబడిన ఫిర్యాదుగానే భావించి ఈ చట్టపు నిబంధనలను వర్తింపచేయవలెను.

26. (1) 25వ పరిచ్ఛేదపు నిబంధనల ప్రయోజనముల నిమిత్తము ఉప-పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలకు అధ్యధీనమై వినియమములచే నిబంధించబడిన రీతిలో దర్యాప్తును నిర్వహించేందుకు బోర్డు సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా బోర్డు తన యొక్క ఒక అధికారిని దర్యాప్తు అధికారిగా నియమించవచ్చును: దర్యాప్తుచేయు అధికారము.

అయితే, ఆ విషయమును ఢిల్లీ ప్రత్యేక పోలీసు వ్యవస్థాపన చట్టము, 1946 (1946లోని 25వది) యొక్క 2వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక పోలీసు దళముతో సహా రాజ్య లేదా కేంద్ర ప్రభుత్వము యొక్క ఏదేని దర్యాప్తు ఏజెన్సీ ద్వారా దర్యాప్తు చేయబడవలసిన విషయమని బోర్డు భావించినపుడు, ఆ విధముగా దర్యాప్తును చేపట్టవలసినదని అట్టి ఏజెన్సీని ఆదేశించవలసినదిగ లేదా దానికి ప్రాధికారమీయవలసినదని సంబంధిత ప్రభుత్వమును బోర్డు కోరవచ్చును మరియు ఆ విధముగా ఆదేశించబడిన లేదా ప్రాధికారమీయబడినట్టి ఏజెన్సీ, ఈ చట్టము క్రింద దర్యాప్తు అధికారి యొక్క అధికారములను వినియోగించుటకు మరియు అట్టి కర్తవ్యములను నిర్వహించుటకు సమర్థత కలిగివుండును.

(2) వినియమముల ద్వారా, బోర్డుచే నిర్ధారించబడునట్టి అర్హతలు మరియు అనుభవము కలిగివున్ననే తప్ప ఏ వ్యక్తియు దర్యాప్తు అధికారిగా నియమించబడరాదు;

(3) ఒకరి కంటె ఎక్కువ మంది దర్యాప్తు అధికారులు నియమించబడినపుడు, అట్టి ప్రతి అధికారి, అధికారిత పరిధిని వినియోగించుటకు సంబంధించిన విషయములు మరియు అధికారితా పరిధి యొక్క స్థానిక హద్దులను బోర్డు ఉత్తరువు ద్వారా నిర్ధిష్టపరచవలెను.

బోర్డు పరిగణనలోనికి తీసుకొనవలసిన కారకములు.

27. బోర్డు, ఈ అధ్యాయము క్రింద ఒక వివాదమును పరిష్కరించునపుడు, ఈ చట్టపు నిబంధనలకు తగిన ప్రాధాన్యత కల్గించుచూ మరియు ఈ క్రింది కారకములను కూడా పరిగణనలోనికి తీసుకొనవలెను, అవేవనగా;

(ఎ) పరిమాణమును నిర్ణయించవలసినపుడు జరిగిన వ్యతిక్రమణ ఫలితంగా, అసమాన లాభము చేసిన లేదా అనుచిత ప్రయోజనమును పొందిన;

(బి) వ్యతిక్రమణ ఫలితముగా ఒక సంస్థకు కలిగిన నష్టపరిమాణము మొత్తము;

(సి) వ్యతిక్రమణ పునరావృత స్వభావము కలిగినదైనపుడు.

బోర్డుచే ఇవ్వబడిన ఆదేశములను ఉల్లంఘించినందుకు సివిలు శాస్తి.

28. ఎవరేని వ్యక్తి బోర్డు సమక్షమున ఏదేని ఫిర్యాదు దాఖలు చేసినపుడు లేదా ప్రవేశ సౌలభ్యమును సమకూర్చు నిమిత్తము ఈ చట్టము క్రింద బోర్డు జారీచేసిన ఆదేశములను ఎవరేని వ్యక్తి ఉల్లంఘించినట్లు బోర్డు సంతృప్తి చెందినపుడు లేదా సామాన్య వాహనము విషయంలో రవాణా రేటును అనువర్తించునపుడు లేదా చిల్లర విక్రయ కేంద్రములలో గరిష్ట చిల్లర ధరను ప్రదర్శించునపుడు లేదా 15వ పరిచ్ఛేదము లేదా 19వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేయబడిన రిజిస్ట్రీకరణ లేదా ప్రాధికారమొసగుటకు అధ్యధీనమై షరతులు మరియు నిబంధనలను అతిక్రమించినపుడు లేదా చిల్లర విక్రయ సేవా బాధ్యతలు, మార్కెటింగు సేవా బాధ్యతలను లేదా బోర్డు కోరిన సమాచారమును, దస్తావేజును, రిటర్న్ను యొక్క రిపోర్టును సమర్పించలేకపోయినపుడు ఈ విషయంలో అట్టి వ్యక్తికి ఆకర్ణించుటకు తగిన అవకాశము ఇచ్చిన మీదట ఈ చట్టము క్రింద ఆ వ్యక్తి చెల్లించదగి యుండునట్టి ఏదేని ఇతర శాస్తికి భంగము వాటిల్లకుండా బోర్డు ఉత్తర్వు ద్వారా వ్రాతమూలకంగా ప్రతి ఉల్లంఘనకు ఒక కోటి రూపాయలకు మించనట్టి సివిలు శాస్తిని మరియు వైఫల్యము కొనసాగుచున్నప్పుడు అట్టి మొదటి ఆదేశమును ఉల్లంఘన జరిగిన తరువాత ప్రతి దినమునకు పది లక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు శాస్తిని అట్టి వ్యక్తి చెల్లించవలసినదని ఆదేశించవచ్చును.

అయితే, అవరోధక వ్యాపార వ్యవహారముపై ఫిర్యాదు విషయంలో సంస్థ పొందిన అనుచిత లాభమునకు ఐదు రెట్లు లేదా పదికోట్ల రూపాయలు వీటిలో ఏది ఎక్కువయితే ఆ మేరకు సివిలు శాస్తిని విస్తరించవచ్చును.

బోర్డు పాస్ చేసిన ఉత్తరువులను డిక్రీలవలే భావించబడవలెను.

29. బోర్డు అధికారిచే జారీ చేయబడిన ధ్రువపత్రముపై ఈ చట్టము క్రింద బోర్డు జారీచేసిన ప్రతి ఉత్తరువును సివిలు న్యాయస్థానపు డిక్రీవలెనే అదే రీతిలో అమలు చేయబడదగి ఉండవలెను:

అయితే, బోర్డు ఉత్తరువుపై అపీలు దాఖలు చేసినపుడు మరియు ఎట్టి అపీలు దాఖలు చేయబడనపుడు, అపిలేటు ట్రిబ్యునలు సమక్షమున అట్టి ఉత్తరువుపై అపీలు చేసుకొనుటకు అనుమతించబడిన కాలావధి ముగిసిన మీదట ఈ పరిచ్ఛేదము క్రింద అంతిమ డిక్రీగా భావించబడవలెను.

## అధ్యాయము - VI

## అపిలేటు ట్రిబ్యునలుకు అపీళ్లు

అపిలేటు ట్రిబ్యునలు.

30. (1) ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, విద్యుచ్ఛక్తి చట్టము, 2003 (2003లోని 36వది) యొక్క 110వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన అపిలేటు ట్రిబ్యునలు, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము అపిలేటు ట్రిబ్యునలుగా ఉండవలెను. మరియు సదరు అపిలేటు ట్రిబ్యునలు, ఈ చట్టము క్రింద లేదా ద్వారా దానికి ఒసగబడిన అధికారిత పరిధిని, అధికారములను మరియు ప్రాధికారమును వినియోగించవలెను:

అయితే, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము అపిలేటు ట్రిబ్యునలు యొక్క సాంకేతిక సభ్యుడు, (పెట్రోలియం మరియు సహజవాయువు) సాంకేతిక సభ్యుడుగా పిలువబడవలెను మరియు 31వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచబడిన అర్హతలను కలిగివుండవలెను:

(2) విద్యుచ్ఛక్తి చట్టము, 2003 (2003లోని 36వది)లో ఏమిఉన్నప్పటికిని, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము కేంద్ర ప్రభుత్వము విద్యుచ్ఛక్తి కొరకు అపిలేటు ట్రిబ్యునలుపై (పెట్రోలియం మరియు సహజవాయువుకు) ఒకరు లేదా అంతకంటె ఎక్కువ మంది సాంకేతిక సభ్యులను నియమించవచ్చును లేదా 31వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచబడిన అర్హతలు కలిగిన సదరు ట్రిబ్యునలు యొక్క సాంకేతిక సభ్యుని పదాభిదానమును కలిగించవచ్చును. మరియు సాంకేతిక సభ్యుని (పెట్రోలియం మరియు సహజవాయువు) నియమించినపుడు అతడు సదరు చట్టము క్రింద నియమించబడిన ముగ్గురు ఇతర సభ్యులకు అదనముగా ఉండవలెను.

సాంకేతిక సభ్యుడు (పెట్రోలియం మరియు సహజవాయువు).

31. (1) సాంకేతిక సభ్యుడు, (పెట్రోలియం మరియు సహజవాయువు) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఏర్పాటు చేయబడిన శోధన కమిటీ ద్వారా తయారు చేయబడిన ప్యానెలు నుండి నియమించబడవలెను.

(2) ఈ క్రింది సందర్భములలో తప్ప, అపిలేటు ట్రిబ్యునలు యొక్క సాంకేతిక సభ్యుని (పెట్రోలియం మరియు సహజవాయువు)గా నియమించబడుటకు ఏ వ్యక్తియు అర్హులుకారు-

(i) ఇంధన రంగంలో ముఖ్యంగా పెట్రోలియం మరియు సహజవాయువు రంగమునకు సంబంధించిన విషయములో తగినంత అనుభవము కలిగివుండి, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలో లేదా విభాగములో కనీసం ఒక సంవత్సరముపాటు కార్యదర్శిగా ఉన్న లేదా ఉంటూ ఉన్న; లేదా

(ii) అన్వేషణ, ఉత్పత్తి, ప్రసారణ పైపులైనులు, పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు యొక్క మార్కెటింగు లేదా క్రమబద్ధీకరణ, ఆర్థిక, వాణిజ్య, న్యాయ లేదా నిర్వహణకు సంబంధించిన విషయములో తగినంత పరిజ్ఞానము లేదా అనుభవము కలిగివుండి సామర్థ్యము కలిగినట్టి లేదా కలిగివుండిన వ్యక్తి.

సాంకేతిక సభ్యుని (పెట్రోలియం మరియు సహజవాయువు) సేవా షరతులు మరియు నిబంధనలు.

32. సాంకేతిక సభ్యుని (పెట్రోలియం మరియు సహజవాయువు) యొక్క పదవీకాలము చెల్లించదగు వేతనములు మరియు భత్యములు మరియు ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఇతర సభ్యులకు వర్తించునట్టివిగానే ఉండవలెను.

అపిలేటు ట్రిబ్యునలుకు అపీళ్లు.

33.(1) ఈ చట్టము క్రింద బోర్డుచే చేయబడిన ఉత్తరువు లేదా నిర్ణయము వలన వ్యధితులైన ఎవరేని వ్యక్తి అపిలేటు ట్రిబ్యునలుకు అపీలును దాఖలు చేసుకొనవచ్చును:

అయితే, ఏదేని శాస్తి విధిస్తూ, బోర్డు ఇచ్చిన ఉత్తరువు లేదా నిర్ణయముపై అపీలును దాఖలు చేయు ఎవరేని వ్యక్తి అపీలును దాఖలు చేయునపుడు, అట్టి శాస్తి మొత్తమును డిపాజిటు (జమ) చేయవలెను:

అయితే ఇంకనూ, ఏదేని ప్రత్యేక సందర్భములో అట్టి వ్యక్తికి అట్టి శాస్తి వలన మితిమీరిన కష్టము కలిగించగలదని అపిలేటు ట్రిబ్యునలు అభిప్రాయపడినపుడు, శాస్తి వసూలు విధింపు సంరక్షణకు తాను ఉచితమని భావిచునట్టి షరతులకు అధ్యధీనమై, అట్టి శాస్తి డిపాజిట్‌ను (జమను) విరమింపజేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రతి అపీలు, బోర్డు చేసిన నిర్ణాయక ఆదేశము లేదా ఉత్తరువు యొక్క ప్రతిని వ్యధిత వ్యక్తి దానిని స్వీకరించిన తేదీ నుండి ముప్పది దినములలోపల దాఖలు చేయబడవలెను మరియు విహితపరచబడునట్టి రుసుముతో జతపరచబడి మరియు అట్టి ప్రరూపములో ఉండి, అట్టి రీతిలో సరిచూడబడవలెను:

అయితే, సదరు కాలావధిలోపల దాఖలు చేయలేకపోవుటకు తగిన కారణముగలదని సంతృప్తి చెందినయెడల అపిలేటు ట్రిబ్యునలు, సదరు ముప్పది దినముల కాలావధి ముగిసిన తరువాత కూడా అపీలును స్వీకరించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అపీలును స్వీకరించిన మీదట విన్నవించుకొనుటకు పక్షకారులకు అవకాశము ఇచ్చిన తరువాత అపిలేటు ట్రిబ్యునలు దానిపై తాను ఉచితమని భావించునట్టి ఉత్తరువులను పాస్ చేయవచ్చును.

(4) అపిలేటు ట్రిబ్యునలు జారీచేసిన ప్రతీ ఉత్తరువు యొక్క ప్రతి నొకదానిని అపీలు పక్షకారులకు మరియు బోర్డు పంపించవలెను.

(5) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దాఖలు చేయబడిన అపిలేటు ట్రిబ్యునలుచే వ్యవహరించబడిన అపీలును సాధ్యమైనంత శీఘ్రముగాను మరియు దానిని స్వీకరించిన తేదీ నుండి తొంబది దినముల కాలావధి లోపల పరిష్కరించుటకు తగు శ్రద్ధ వహించవలెను:

అంతేకాక, సదరు తొంబది దినముల కాలావధి లోపల అట్టి అపీలు పరిష్కరించబడని యెడల, ఆ కాలావధిలోపల అది పరిష్కరించనందుకు గల కారణములను అపిలేటు ట్రిబ్యునలు వ్రాత పూర్వకముగా రికార్డుచేయవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది అపీలులో నిర్దేశించబడిన బోర్డు యొక్క ఏదేని ఉత్తరువు లేదా నిర్ణయము యొక్క శాసనబద్ధత లేదా ఔచిత్యము లేదా ఖచ్చితత్వమును పరీక్షించు నిమిత్తము అపిలేటు ట్రిబ్యునలు తనంతతానుగా లేదా ఇతర విధముగా, అట్టి అపీలును పరిష్కరించుటకు సంబంధిత రికార్డులను తెప్పించుకొని మరియు తాను ఉచితమని భావించునట్టి ఉత్తరువులను జారీ చేయవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు యొక్క ప్రక్రియ మరియు అధికారములు.

34. ఈ చట్టము క్రింద అపిలేటు ట్రిబ్యునలు తన కృత్యములను నిర్వర్తించుటలో విద్యుచ్ఛక్తి చట్టము, 2003 (2003లోని 36వది) యొక్క 120వ పరిచ్ఛేదము నుండి 124వ పరిచ్ఛేదము వరకు (రెండును కలుపుకొని) సందర్భోచితముగా వర్తింపు చేయవలెను, విద్యుచ్ఛక్తి చట్టము, 2003 క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో వాటిని వర్తింపు చేయునట్లుగానే ఉండవలెను.

నియమములను చేయుటకు అపిలేటు ట్రిబ్యునలు యొక్క అధికారము.

35. అపిలేటు ట్రిబ్యునలు, ఈ చట్టము క్రింద దాని సమక్షమున గల అన్ని శాసనిక చర్యల విషయములో నిర్వహణ మరియు ప్రక్రియకు వర్తించునట్లుగానే, ఈ చట్టపు నిబంధనలకు సంగతముగా ఉండునట్టి నియమములను అధిసూచన ద్వారా చేయవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు పాస్ చేసిన ఉత్తరువులు డిక్రీవలె అమలుపరచదగి ఉండవలెను.

36. (1) ఈ చట్టము క్రింద అపిలేటు ట్రిబ్యునలు చేసిన ప్రతి ఉత్తరువును, సివిలు న్యాయస్థానపు డిక్రీవలెనే అపిలేటు ట్రిబ్యునలు ద్వారా అమలు చేయబడదగి ఉండవలెను. మరియు ఇందు నిమిత్తము, సివిలు న్యాయస్థానము యొక్క అన్ని అధికారములను అపిలేటు ట్రిబ్యునలు కలిగివుండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, అపిలేటు ట్రిబ్యునలు తాను చేసిన ఏదేని ఉత్తరువును అధికారిత పరిధి కలిగిన సివిలు న్యాయస్థానమునకు పంపవచ్చును మరియు అట్టి సివిలు న్యాయ స్థానము, దానిచే చేయబడిన డిక్రీవలెనే దానిని అమలు జరుపవలెను.

సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు

37. (1) సివిలు ప్రక్రియాస్మృతి, 1908 (1908లోని 5వది) లేదా ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, అపిలేటు ట్రిబ్యునలు యొక్క మధ్యకాలీన ఉత్తరువుకానట్టి, ఏదేని ఉత్తరువుపై, ఆ స్మృతి యొక్క 100వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన ఆధారములు ఒకటి లేదా అంతకంటె ఎక్కువ వాటిపై సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును.

(2) అపిలులేటు ట్రిబ్యునలుచే చేయబడిన ఏదేని నిర్ణయము లేదా ఉత్తరువుపై పక్షకారుల సమ్మతితో ఎట్టి అపీలును దాఖలు చేయరాదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతి అపీలు ఆ అపీలుపై తీసుకున్న నిర్ణయం లేదా ఉత్తర్వు యొక్క తేదీ నుండి తొంబది దినముల కాలావధిలోపల దానిని దాఖలు చేయబడవలెను.

అయితే, దరఖాస్తుదారు సకాలములో అపీలును దాఖలు చేయలేకపోవుటకు తగిన కారణము గలదని సర్వోన్నత న్యాయస్థానము సంతృప్తి చెందినయెడల, సదరు కాలావధి తొంబది దినములు ముగిసిన మీదట కూడా సర్వోన్నత న్యాయస్థానము అపీలును స్వీకరించవచ్చును.

## అధ్యాయము - VII

## విత్తీయ, లెక్కలు మరియు ఆడిటు

కేంద్ర ప్రభుత్వము ద్వారా అనుదానములు.

38. ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములను చెల్లించుటకు మరియు బోర్డు యొక్క అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించదగు జీతములు, భత్యములు మరియు పింఛనులతో పాటు కూడి ఉన్న పరిపాలనా వ్యయములకు అవసరమైనట్టి పైకముల మొత్తములను, ఈ విషయంలో శాసనము ద్వారా తగు రీతిగా పార్లమెంటుచే వినియోజనము చేయబడిన మీదట కేంద్ర ప్రభుత్వము బోర్డుకు అనుదానములు మంజూరు చేయవచ్చును.

నిధి.

39. (1) పెట్రోలియం మరియు సహజవాయువు క్రమబద్ధీకరణ బోర్డు నిధి అని పిలువబడే ఒక నిధి ఏర్పాటు చేయబడవలెను మరియు దానికి ఈ క్రింది వాటిని జమ చేయవలెను,-

(i) ఈ చట్టము క్రింద బోర్డు స్వీకరించిన అన్ని అనుదానములు, రుసుములు, శాస్తులు మరియు చార్జీలు;

(ii) కేంద్ర ప్రభుత్వముచే ఆమోదించబడునట్టి ఇతర వనరుల నుండి బోర్డు స్వీకరించిన అన్ని మొత్తములు;

(2) ఈ క్రింది వాటి చెల్లింపు గురించి నిధిని వినియోగించవలెను-

(i) ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు బోర్డు అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించదగు జీతములు, భత్యములు మరియు పింఛనులతో పాటు పరిపాలనా వ్యయములు;

(ii) ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటలో చేసిన లేదా చేయదగు వ్యయములు.

(3) కేంద్ర ప్రభుత్వము-

(i) జీతములు, భత్యములు మరియు అన్ని ఇతర వ్యయముల గురించి బోర్డుకు బడ్జెట్ అవసరాలకు సంబంధించి ఆ ప్రభుత్వమునకు సిఫారసు చేయు నిమిత్తము తాను ఉచితమని భావించునట్టి వ్యక్తులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయవచ్చును; మరియు

(ii) కమిటీ యొక్క సిఫారసుల ఆధారంగా బోర్డు యొక్క బడ్జెటు గరిష్ట పరిమితిని స్థిరీకరించవలెను.

40.(1) బోర్డు సక్రమమైన లెక్కలను మరియు ఇతర సంబంధిత రికార్డులను నిర్వహించవలెను మరియు భారత కంట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపములో వార్షిక లెక్కల వివరణను తయారు చేయవలెను.

లెక్కలు మరియు ఆడిటు.

(2) బోర్డు యొక్క లెక్కలను భారత కంట్రోలరు మరియు ఆడిటరు జనరలు నిర్దిష్టపరచునట్టి అంతరావధులలో ఆయనచే ఆడిటు చేయబడవలెను మరియు అట్టి ఆడిటుకు సంబంధించి చేసిన ఏదేని వ్యయమును బోర్డుచే భారత కంట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లించబడవలెను.

విశదీకరణ : ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో బోర్డు తీసుకొనిన నిర్ణయములు అపిలేటు ట్రిబ్యునలుకు అపీలు చేయదగు విషయములు ఈ పరిచ్ఛేదము క్రింద ఆడిటుకు అధ్యధీనమై ఉండవని సందేహములను తొలగించుటకై ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది.

(3) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేదా బోర్డు యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి మరియు ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించిన ప్రాధికారి యొక్క అవే హక్కులు మరియు విశేషాధికారములు కలిగి ఉండవలెను మరియు ప్రత్యేకించి, బోర్డు యొక్క కార్యాలయముల యొక్క పుస్తకములు, లెక్కలు, సంబంధిత ఓచర్లు మరియు ఇతర దస్తావేజులు మరియు పత్రములను సమర్పించవలసినదని అధ్యర్థన చేసే హక్కును కలిగివుండవలెను.

(4) కంట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేదా ఈ విషయములో ఆయనచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధ్రువీకరించిన బోర్డు యొక్క లెక్కలను, వార్షికముగా వాటి ఆడిటు నివేదికతో సహా కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను మరియు సదరు ప్రభుత్వము వాటిని పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ప్రవేశపెట్టుటకు ఏర్పాట్లు చేయించవలెను.

41.(1) బోర్డు, విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి సమయములోను ప్రతి సంవత్సరమునకు ఒకసారి, గత సంవత్సరములలోని శాసనిక చర్యలు మరియు విధానములకు సంబంధించిన సమాచారముతో సహా తన కార్యకలాపముల యొక్క సంక్షిప్త వివరణతో వార్షిక నివేదికను తయారు చేయవలెను మరియు అట్టి వార్షిక నివేదిక బోర్డు యొక్క వార్షిక లెక్కల వివరణలను కూడా కలిగివుండవలెను.

వార్షిక నివేదిక మరియు దానిని పార్లమెంటు సమక్షమున ప్రవేశపెట్టుట.

(2) సదరు నివేదిక యొక్క ప్రతిని కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను మరియు కేంద్ర ప్రభుత్వము దానిని స్వీకరించిన తరువాత సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతిసదనము సమక్షమున ప్రవేశ పెట్టుటకు ఏర్పాట్లు చేయించవలెను.

## అధ్యాయము - VIII

## కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము

ఆదేశములను జారీ చేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

42.(1) భారతదేశ సార్వభౌమత్వము మరియు అఖండత, రాజ్య భద్రత, విదేశీ రాజ్యములతో స్నేహ సంబంధములు లేదా ప్రజా శాంతి హితము దృష్ట్యా కేంద్ర ప్రభుత్వము తాను అవసరమని తలచునట్టి ఆదేశములను బోర్డుకు ఆయా సమయములందు వ్రాతపూర్వకంగా జారీ చేయవచ్చును.

(2) పైన పేర్కొనబడిన నిబంధనలకు భంగము వాటిల్లకుండా, ప్రజాహితము దృష్ట్యా, అట్లుచేయుట అవసరమని లేదా యుక్తమని తాను తలచునట్టి లేదా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు లేదా అన్నీ లేదా వాటిలో ఏవేని కొన్నింటి సరఫరాలను నిర్వహించేందుకు లేదా పెంచుటకు లేదా వాటి న్యాయోచిత పంపిణీ కొరకు భద్రత మరియు తగినంత లభ్యత జరిగేటట్లు చూచుటకు కేంద్ర ప్రభుత్వము వ్రాతపూర్వకముగా బోర్డుకు విధాన ఆదేశికములను జారీచేసి మరియు అట్టి విధాన ఆదేశికములు బోర్డుకి అనుసరణీయమై ఉండవలెను.

అయితే, బోర్డు యొక్క దైనందిన వ్యవహారములకు సంబంధించి అట్టి ఆదేశికమును జారీ చేయరాదు.

అంతేకాక, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద సాధ్యమైనంత వరకు ఏదేని ఆదేశికమును జారీ చేయుటకు ముందుగా, తన ఉద్దేశ్యములను అభివ్యక్తము చేయుటకు సబబైన అవకాశమును బోర్డుకు ఇవ్వవలెను.

(3) ప్రస్తావనలోని ప్రశ్న విధానపరమైనదా కాదా అనే సందర్భములో కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయము అంతిమమైనదిగా ఉండవలెను.

ప్రజాహితము దృష్ట్యా ఏదేని సంస్థ మరియు చిల్లర విక్రయ కేంద్రముల యొక్క సౌకర్యములు మరియు వ్యాపార ప్రాంగణముల యొక్క నియంత్రణ మరియు నిర్వహణను స్వాధీనము చేసుకొనుట.

43.(1) యుద్ధము లేదా ప్రకృతి వైపరీత్యము సంభవించినపుడు లేదా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు సరఫరాకు అవరోధము కలిగించునటువంటి ఇతర పరిస్థితులు దాపురించినపుడు, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు నిరంతరంగా సరఫరా జరిగేటట్లు చూచుటకు, ఏదేని నిల్వ స్థలము, సౌకర్యములు మరియు ఏదేని సంస్థ యొక్క వ్యాపార ప్రాంగణములను మరియు చిల్లర విక్రయ కేంద్రముల నియంత్రణను మరియు నిర్వహణను స్వాధీనము చేసుకొనవచ్చును లేదా దాని క్రియాకలాపములను తాత్కాలికంగా నిలుపుదల చేయవచ్చును లేదా అట్టి కాలావధి వరకు కేంద్ర లేదా రాజ్య ప్రభుత్వము యొక్క ఏదేని ఏజెన్సీకి అప్పగించవచ్చును మరియు అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి రీతిలో నిర్వహణ చేయవచ్చును.

అయితే, చిల్లర విక్రయ కేంద్రములు మరియు ఇతర వ్యాపార ప్రాంగణముల నియంత్రణ మరియు నిర్వహణను స్వాధీనము చేసుకొను ఉత్తరువులు జారీ చేయుటకు ముందుగా ప్రభావిత సంస్థలకు విన్నవించుకొనుటకు అవకాశము నీయవలెను:

అయితే ఇంకనూ, ఏదేని అత్యావశ్యక పరిస్థితి లేదా తగిన సమయంలో నోటీసు అందజేయుటకు అనుమతించని పరిస్థితులు లేనందున లేదా ఇతర విధముగా ఏ సంస్థకు వ్యతిరేకంగా ఉత్తర్వు ఆదేశించబడినదో ఆ సంస్థపై ప్రజాహితము దృష్ట్యా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు నిర్దిష్టపరచబడిన కాలావధి వరకు అంతరాయములేని సరఫరా జరిగేటట్లు చూసేందుకు ఆకర్షించుకొనుటకు అవకాశమునిచ్చుటకు విరమింపజేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన అధిసూచనలో నిర్దేశించబడిన ఆస్తి ఉన్న రెవెన్యూ జిల్లా యొక్క కలెక్టర్ ఆస్తిని స్వాధీనము చేసుకొన్నందుకు చెల్లించాల్సిన నష్టపరిహారం మొత్తమును నిర్ధారించవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద నష్టపరిహారమును క్లెయిము చేయుటకైన దరఖాస్తు యొక్క ప్రరూపము మరియు రీతి, నష్ట పరిహారమును నిర్ధారించు ప్రక్రియ మరియు ఏ సమయములో అట్టి నష్ట పరిహారమును చెల్లించవలెనో ఆ సమయములోపల విహితపరచబడునట్టి విధముగా చెల్లించబడవలెను.

## అధ్యాయము - IX

## అపరాధములు మరియు శిక్ష

44. బోర్డు యొక్క ఆదేశములను ఒక వ్యక్తి ఉల్లంఘించినయెడల, అట్టి వ్యక్తి ఇరవై ఐదుకోట్ల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు ఉల్లంఘన కొనసాగిన యెడల అట్టి సందర్భములో, అట్టి ఉల్లంఘన కొనసాగిన ప్రతి దినమునకు పది లక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

బోర్డు యొక్క ఆదేశములను ఉల్లంఘించినందుకు శిక్ష.

45. అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఉత్తరువును ఎవరేని వ్యక్తి ఉద్దేశ్యపూర్వకముగా వైఫల్యము చెందినయెడల ఒక కోటి రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు రెండవ లేదా దరిమిలా అపరాధమునకు రెండు కోట్ల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు ఉల్లంఘన నిరంతరంగా కొనసాగుచున్నట్లయిన అట్టి వ్యతిక్రమణ కొనసాగిన ప్రతి దినమునకు ఇరవై లక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఉత్తరువులను పాటించుటలో ఉద్దేశ్యపూర్వకముగా వైఫల్యము చెందినందుకు శాస్తి.

46. ఎవరేని వ్యక్తి, సంస్థలో ఉంటూ శాసనమాన్యత కలిగిన రిజిస్ట్రీకరణ లేదా ప్రాధికారమొసగుట లేకుండా ఏదేని అధిసూచిత పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువును మార్కెటింగు చేసినయెడల అట్టి వ్యక్తి మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా ఇరవై ఐదు కోట్ల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను మరియు ఉల్లంఘన కొనసాగుచున్నపుడు, అట్టి ఉల్లంఘన జరిగిన ప్రతి దినమునకు పది లక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

అనధీకృత కార్యకలాపాలకు శిక్ష.

రిజిస్ట్రీకరణ లేకుండా ద్రవీకృత సహజవాయువు టెర్మినల్‌ను స్థాపించినందుకు లేదా నిర్వహించినందుకు శిక్ష.

47. 15వ పరిచ్ఛేదము క్రింద కోరబడినట్లుగా రిజిస్ట్రీకరణ లేకుండా ద్రవీకృత సహజవాయువు టెర్మినల్‌ను ఒక వ్యక్తి ఏర్పాటు చేసిన లేదా నిర్వహించిన, అట్టి వ్యక్తి మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా ఇరవై ఐదు కోట్ల రూపాయల శాస్తి లేదా రెండింటితోను శిక్షించబడదగి ఉండవలెను మరియు ఉల్లంఘన కొనసాగుచున్నపుడు, అట్టి ఉల్లంఘన జరిగిన ప్రతి దినమునకు పదిలక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

ప్రాధికారము లేకుండా సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమును ఏర్పాటు చేసినందుకు, నిర్మించినందుకు, నిర్వహించినందుకు లేదా విస్తరింపజేసినందుకు శిక్ష.

48. 19వ పరిచ్ఛేదము క్రింద కోరబడిన ప్రాధికారమును పొందకుండా, ఒక వ్యక్తి సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేసిన, నిర్మించిన లేదా నిర్వహించిన లేదా విస్తరింపజేసినయెడల, అట్టి వ్యక్తి మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతోను లేదా ఇరవై ఐదు కోట్ల రూపాయల శాస్తి లేదా రెండింటితోను మరియు ఉల్లంఘన కొనసాగుచున్నపుడు, అట్టి ఉల్లంఘన కొనసాగిన ప్రతి దినమునకు పదిలక్షల రూపాయల వరకు ఉండగల అదనపు జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనమునకు ఉద్దేశ్యపూర్వకముగా నష్టములు కలుగజేసినందుకు శిక్ష.

49. ఏదేని పైపులైనును లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు లేదా పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు సరఫరాకు ఉద్దేశించిన సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము యొక్క ఇతరపనిని, ఉద్దేశ్యపూర్వకముగా తొలగించిన, నాశనముచేసిన లేదా నష్టపరచిన ప్రతి వ్యక్తి, అట్టి ప్రతి అపరాధమునకు మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా ఇరవై ఐదు కోట్ల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను లేదా రెండింటితోను మరియు ఉల్లంఘన కొనసాగుచున్నయెడల, అట్టి ఉల్లంఘన జరిగిన ప్రతి దినమునకు పది లక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

కంపెనీలచే అపరాధములు.

50. (1) ఈ చట్టము క్రింద కంపెనీచే అపరాధము చేయబడినపుడు, అట్టి అపరాధము చేయబడిన సమయంలో ఇన్‌ఛార్జీగా ఉన్నట్టి మరియు కంపెనీ వ్యవహారమును నిర్వహించుటకు బాధ్యతవహించిన ప్రతి వ్యక్తి, అదే విధముగా కంపెనీని కూడ అపరాధ కారణముగా దోషిగా పరిగణించబడవలెను మరియు తదనుసారముగా చర్య తీసుకొనబడి మరియు శిక్షింపబడుటకు బద్ధుడై ఉండవలెను.

అయితే, తనకు తెలియకుండా ఆ అపరాధము చేయబడినదనీ లేదా అట్టి అపరాధము చేయుటను నివారించుటకై తగిన అన్ని జాగ్రత్తలను తాను తీసుకొనుట జరిగినదనీ అతను నిరూపించినట్లైతే, ఎవరేని అట్టి వ్యక్తిని ఈ ఉప-పరిచ్ఛేదములో ఉన్నదేదీ ఈ చట్టములో నిబంధించబడిన ఏ శిక్షకును పాత్రునిగా చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును కంపెనీ చేసినపుడు మరియు అట్టి అపరాధము కంపెనీకి చెందిన ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర కంపెనీ అధికారి సమ్మతి లేదా మౌనానుకూలత

వలన చేయబడినదనీ లేదా అతని నిర్లక్ష్యమునకు ఆపాదించదగినదని నిరూపించబడినట్లైతే, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి కూడా అపరాధమునకు దోషిగా పరిగణించబడవలెను. మరియు తదనుసారముగా చర్య తీసుకొనబడి మరియు శిక్షింపబడుటకు బద్ధుడై ఉండవలెను.

**విశదీకరణ :** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమిత నికాయము అని అర్థము మరియు ఒక ఫర్మ్ లేదా వైయక్తిక వ్యక్తుల యొక్క ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఒక ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

## అధ్యాయము - X

## వివిధ విషయములు

దత్తకోశమును (డేటా బ్యాంకు) మరియు సమాచారమును నిర్వహించుట.

51. (1) బోర్డు, వినియమములచే నిబంధించబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువుతో వ్యవహరించు సంస్థల యొక్క కార్యకలాపములకు సంబంధించి దత్తకోశమును మరియు సమాచార విధానమును నిర్వహించవలెను.

(2) సంస్థలు సరఫరా చేసిన దత్తాంశమును సరిచూచుటకు బోర్డు అధికారమును కలిగి ఉండవలెను మరియు అందు నిమిత్తము ఎవరేని వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించవచ్చును మరియు అవసరమని తాను తలచునట్టి చర్యలను తీసుకొనవచ్చును.

సంస్థల బాధ్యతలు.

52. (1) ప్రతి సంస్థ,-

(ఎ) బోర్డు వినియమముల ద్వారా నిర్దిష్టపరచునట్టి దస్తావేజు పూర్వక రికార్డులను నిర్వహించవలెను;

(బి) బోర్డు నిర్దిష్టపరచునట్టి విధముగా తాను ప్రాధికారమిచ్చిన ఎవరేని వ్యక్తిచేత అట్టి సదుపాయములను మరియు దస్తావేజు పూర్వక రికార్డులను తనిఖీ నిమిత్తము అనుమతించవలెను;

(సి) ప్రాధికార మొసగుటకు దస్తావేజులో బోర్డుచే నిర్దిష్టపరచబడునట్టి కాలావధి లోపల, మంజూరు చేయబడిన ప్రాధికారమొసగుట యొక్క కార్యకలాపముల నిర్వహణను ప్రారంభించవలెను;

(డి) ఈ క్రింది వాటిని రిజిస్టరు చేయవలెను,-

(i) పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువు సరఫరా కొరకు పైపులైనుల ఉపయోగమునకు సంబంధించి బోర్డుతో చేసుకొనిన కరారులు; లేదా

(ii) వినియమముల ద్వారా బోర్డు నిర్ధారించునట్టి ఏదేని ఇతర దస్తావేజు;

(ఇ) మార్కెటింగు సేవా బాధ్యతలు మరియు చిల్లర విక్రయ సేవా బాధ్యతలను పాటించుట.

(2) బోర్డు, సంస్థ యొక్క పారదర్శకత చేకూర్చే లేదా వాస్తవ స్వామ్యత్వమును నిశ్చయపరిచేందుకు అవసరమని తలచునట్టి సమాచారముతో సహా ఏదేని సంస్థ నుండి ఏదేని సమాచారమును కోరవచ్చును.

(3) సంస్థలను తనిఖీచేయుటకు మరియు సమాచారమును పొందుటకు అవసరమైనచోట బోర్డు లేదా దానిచే ప్రాధికారమీయబడిన ఎవరేని అధికారి అధికారమును కలిగివుండవలెను.

(4) ప్రాధికారమొసగుట యొక్క షరతులు మరియు నిబంధనలను సమర్ధవంతముగా అమలుచేయుటకు బోర్డు లేదా అందు నిమిత్తము దానిచే ప్రాధికారము ఈయబడిన ఎవరేని అధికారి, కంపెనీల చట్టము, 1956 (1956లోని 1వది) యొక్క 209ఏ పరిచ్ఛేదము క్రింద తనిఖీ అధికారి యొక్క అన్ని అధికారములను కలిగివుండవలెను.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద బోర్డు యొక్క ఆదేశములను నెరవేర్చుట ప్రతి సంస్థ యొక్క కర్తవ్యమై ఉండవలెను.

(6) బోర్డు, సంస్థల నుండి పొందిన ఏదేని సమాచారము యొక్క గోప్యతను పాటిస్తూ మరియు పొందిన దానిని రికార్డు చేయవలెను మరియు ప్రజాహితము దృష్ట్యా తప్ప, ఎవరేని వ్యక్తికి లేదా ప్రాధికారికి అందలి సమాచారమును వెల్లడించరాదు.

రిటర్నులు మొదలైన వాటిని కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించుట.

53. బోర్డు, విహితపరచబడునట్టి లేదా కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి సమయములోను మరియు అట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను, ఈ చట్టము క్రింద ప్రతిపాదించబడిన లేదా ప్రస్తుతమున్న కార్యకలాపములకు సంబంధించిన ఏదేని విషయములో ఆయా సమయములందు కేంద్ర ప్రభుత్వము కోరునట్టి రిటర్నులు మరియు వివరణలను కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను.

ఛైర్‌పర్సన్, సభ్యులు మొదలైన వారు ప్రభుత్వ సేవకులుగా ఉండుట.

54. ఈ చట్టపు ఏవేని నిబంధనలను పురస్కరించుకొని పనిచేయుచున్న లేదా పనిచేయునట్లు తాత్పర్యతమగు బోర్డు యొక్క ఛైర్‌పర్సన్, సభ్యులు, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు మరియు అపిలేటు ట్రిబ్యునలు యొక్క సాంకేతిక సభ్యుడు (పెట్రోలియం, మరియు సహజవాయువు) భారత శిక్షాస్మృతి (1860లోని 45వది) యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థము లోపల ప్రభుత్వ సేవకులుగా పరిగణించబడవలెను.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

55. ఈ చట్టము లేదా అందుచేయబడిన నియమములు లేదా వినియమముల క్రింద సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించబడిన దేనికైనను, కేంద్ర ప్రభుత్వము, బోర్డు, సాంకేతిక ప్రాధికారి లేదా అపిలేటు ట్రిబ్యునలు లేదా కేంద్ర ప్రభుత్వము యొక్క ఎవరేని అధికారి

లేదా బోర్డు యొక్క ఎవరేని ఛైర్‌పర్సన్, సభ్యుడు, అధికారి లేదా ఇతర ఉద్యోగి లేదా అపిలేటు ట్రిబ్యునలు యొక్క సాంకేతిక సభ్యుని (పెట్రోలియం మరియు సహజవాయువు)పై ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్య ఉండదు.

సివిలు న్యాయస్థానములు అధికారిత పరిధిని కలిగి ఉండరాదు.

56. ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద నిర్ణయించడానికి అధికారమీయబడిన బోర్డు లేదా అపిలేటు ట్రిబ్యునలు, ఏదేని విషయమునకు సంబంధించిన ఏదేని దావా లేదా శాసనిక చర్యను చేపట్టడానికి, ఏ సివిలు న్యాయస్థానము అధికారిత పరిధిని కలిగివుండదు. మరియు ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద ఒసగబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని తీసుకొనిన లేదా తీసుకొనబడదగు ఏదేని చర్య విషయంలో ఏ న్యాయస్థానము లేదా ఇతర ప్రాధికారి ఎట్టి నిషేధాజ్ఞను మంజూరు చేయరాదు.

కొన్ని అపరాధముల సంజ్ఞేయము.

57. (1) బోర్డుచే లేదా కేంద్ర ప్రభుత్వముచే ఆదేశించబడిన ఏదేని దర్యాప్తు ఏజెన్సీచే చేయబడిన ఫిర్యాదుపై తప్ప, అధ్యాయము-IX క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానము సంజ్ఞేయము చేయరాదు.

(2) అధ్యాయము-IX క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధమును ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు లేదా ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు హోదాకు తక్కువైన ఏ న్యాయస్థానముగాని విచారణ చేపట్టరాదు.

(3) 44వ, 45వ, 46వ మరియు 47వ పరిచ్ఛేదముల క్రింద శిక్షించబడదగు ప్రతి అపరాధము సంజ్ఞేయమైనవిగా ఉండవలెను.

ప్రత్యాయోజనము.

58. బోర్డు, ఈ చట్టము క్రింది తన అధికారములలో మరియు కృత్యములలో తాను అవసరమని భావించునట్టి వాటిని అయితే (అధ్యాయము-VI క్రింద వివాదమును పరిష్కరించు మరియు 61వ పరిచ్ఛేదము క్రింద వినియమములు చేయు అధికారమును మినహా) వ్రాత మూలకమైన సాధారణ లేదా ప్రత్యేకమైన ఉత్తరువు ద్వారా, అందులో నిర్దిష్టపరచబడునట్టి ఏవేని షరతులున్నట్లయితే వాటికి అధ్యధీనమై బోర్డు యొక్క సభ్యునికి లేదా అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

ఇబ్బందులు తొలగించుటకు అధికారము.

59. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినయెడల, కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టము యొక్క నిబంధనలకు అసంగతముగా లేనట్టి ఆ ఇబ్బందిని తొలగించుటకు, తాను అవసరం అని భావించునట్టి నిబంధనలను అధికారిక రాజపత్రములో ప్రచురించిన ఉత్తరువు ద్వారా చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరములు ముగిసిన తరువాత, ఈ పరిచ్ఛేదము క్రింద ఏ ఉత్తరువును జారీ చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు అది చేయబడిన సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ప్రవేశపెట్టబడవలెను.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

60. (1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము, అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగా మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము వాటిల్లకుండా, అట్టి నియమములు, ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయములను నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు ఇతర సేవా షరతులు;

(బి) 7వ పరిచ్ఛేదము క్రింద ఎవరేని వ్యక్తి నియామకపు ప్రక్రియ లేదా ఏదేని ప్రాధికార సంస్థ ఏర్పాటు మరియు విచారణను నిర్వహించుట;

(సి) 10వ పరిచ్ఛేదపు యొక్క ఉప-పరిచ్ఛేదము (3) క్రింద బోర్డు యొక్క కార్యదర్శి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు;

(డి) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము(i) క్రింద బోర్డు, సివిలు న్యాయస్థానము యొక్క అధికారములను వినియోగించు విషయములో ఏదేని ఇతర విషయము;

(ఇ) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక సంస్థ రిజిస్ట్రీకరణ కొరకు నెరవేర్చవలసి ఉండునట్టి అర్హతా షరతులు;

(ఎఫ్) 33వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అపీలు యొక్క ప్రరూపము మరియు అట్టి ప్రరూపమును సరిచూడవలసిన రీతి మరియు అట్టి ప్రరూపమునకు జతపరచవలసి యుండునట్టి రుసుము;

(జి) 40వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, బోర్డు యొక్క లెక్కలను నిర్వహించవలసిన రీతి;

(హెచ్) 41వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద బోర్డు యొక్క వార్షిక నివేదిక తయారుచేయవలసి ఉండునట్టి సమయము మరియు రీతి;

(ఐ) 43వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నష్ట పరిహారమును క్లెయిము చేయుటకు దరఖాస్తుల ప్రరూపము మరియు రీతి; నష్ట పరిహారము నిర్ధారించు ప్రక్రియ మరియు అట్టి నష్ట పరిహారమును చెల్లించవలసి యుండునట్టి సమయము;

(జె) 53వ పరిచ్ఛేదము క్రింద బోర్డు, కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలసి ఉండునట్టి రిటర్నులు మరియు వివరణలు మరియు వాటిని సమర్పించు సమయము మరియు రీతి;

(కె) విహితపరచబడిన లేదా విహితపరచబడునట్టి లేదా నియమములచే చేయవలసి ఉండు ఏదేని ఇతర విషయము.

61. (1) బోర్డు, ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము, ఈ చట్టము మరియు అందు చేయబడిన నియమములకు సంగతముగా ఉండునట్టి విధముగా, అధిసూచన ద్వారా వినియమములను చేయవచ్చును. వినియమములను చేయుటకు బోర్డు యొక్క అధికారము.

(2) ప్రత్యేకముగా మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము వాటిల్లకుండా, అట్టి వినియమములు ఈ క్రింది అన్నీ లేదా ఏదేని కొన్ని విషయములను నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, బోర్డు సమావేశములను నిర్వహించు సమయములను మరియు స్థలములను మరియు అట్టి సమావేశములో (కార్యకలాప నిర్వహణకు అవసరమైన కోరంతో సహా) పాటించవలసిన ప్రక్రియ;

(బి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కార్యదర్శి యొక్క అధికారములు మరియు కృత్యములు;

(సి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద నియమించబడిన సంప్రదింపుదారుల షరతులు మరియు నిబంధనలు;

(డి) 11వ పరిచ్ఛేదపు ఖండము (బి) యొక్క ఉప-ఖండము (iii) క్రింద రిజిస్ట్రీకరణ కొరకు అవసరమైన పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు లేదా సహజవాయువు నిల్వ సదుపాయముల సామర్థ్యము;

(ఇ) సామన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు కొరకు బహిరంగ ప్రవేశ సౌలభ్యము మరియు రవాణా రేటును క్రమబద్ధము చేయుట మరియు 11వ పరిచ్ఛేదపు ఖండము (ఇ)లో నిర్దేశించబడిన ఇతర విషయములు;

(ఎఫ్) 11వ పరిచ్ఛేదపు ఖండము (ఎఫ్) యొక్క ఉప-ఖండము (v) క్రింద సంస్థలకు మార్కెటింగు సేవా బాధ్యతలు మరియు చిల్లర విక్రయ కేంద్రాలకు చిల్లర విక్రయ సేవా బాధ్యతలు;

(జి) 11వ పరిచ్ఛేదపు ఖండము (జి) క్రింద ఫీజులు మరియు ఇతర చార్జీల విధింపు;

(హెచ్) 11వ పరిచ్ఛేదపు ఖండము (i) క్రింద పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజవాయువుకు సంబంధించిన కార్యకలాపములలో సాంకేతిక ప్రమాణములు మరియు భద్రతా ప్రమాణములతో కూడి ప్రత్యేక లక్షణములు;

(ఐ) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద తన వ్యాపార నిర్వహణను చేపట్టదలచిన స్థలములతో సహా బోర్డు తన వ్యవహార నిర్వహణలో అనుసరించదగు ప్రక్రియ;

(జె) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద పెట్రోలియం మరియు సహజవాయువు రిజిస్టరు యొక్క నిర్వహణ రీతి;

(కె) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద, రిజిస్టరులోని ఏదేని నమోదు యొక్క ధ్రువీకృత ప్రతిని పొందేందుకు చేయు దరఖాస్తు ప్రరూపము మరియు రీతి మరియు అట్టి దరఖాస్తుతో జతపరచవలసిన రుసుము;

(ఎల్) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు చేయవలసిన ప్రరూపము మరియు రీతి మరియు 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అట్టి దరఖాస్తుతో జతపరచవలసిన రుసుము;

(ఎమ్) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద మంజూరు చేయబడిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద తాత్కాలిక నిలుపుదల లేదా రద్దు చేయబడునట్టి రీతి;

(ఎన్) 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద దరఖాస్తు చేయవలసిన ప్రరూపము మరియు రీతి మరియు 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద అట్టి దరఖాస్తుతో జతపరచవలసి ఉండునట్టి రుసుము;

(ఓ) 18వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రీకరణ కొరకైన దరఖాస్తుల అంగీకారమునకు సంబంధించిన ప్రచారము యొక్క ప్రరూపము మరియు రీతి;

(పి) 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఒక సంస్థను ఎంపిక చేయు రీతి;

(క్యూ) 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము పరిధి నుండి నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును మినహాయించవలసి ఉండునట్టి సంవత్సరముల సంఖ్యను నిర్ధారించుటకు సూత్రములు;

(ఆర్) 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద, సామాన్య వాహనము లేదా కాంట్రాక్టు వాహనము ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు, నిర్వహించుటకు లేదా విస్తరింపజేయుటకు లేదా ప్రాధికారమిచ్చుటకు మరియు ప్రఖ్యానము చేయుటకు, నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కును ఏర్పాటు చేయుటకు, నిర్మించుటకు లేదా విస్తరింపజేయుటకు లేదా ప్రాధికారమిచ్చుటకు ప్రఖ్యానము చేయుటకు బోర్డు అనుసరించదగు మార్గదర్శక సూత్రములు మరియు లక్ష్యములు;

(ఎస్) 21వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)నకు గల వినాయింపు క్రింద సంస్థలు పాటించవలసి ఉండునట్టి అనుబంధ ప్రవర్తనా నియమావళి;

(టి) 22వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సామాన్య వాహనములు లేదా కాంట్రాక్టు వాహనములు లేదా నగర లేదా స్థానిక సహజవాయువు పంపిణీ నెట్‌వర్కు కొరకు రవాణా ధరల పట్టికలు మరియు అట్టి ధరల పట్టికలను నిర్ధారించు రీతి;

(యు) 25వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఫిర్యాదు చేయబడు ప్రరూపము మరియు అట్టి ఫిర్యాదుతో జతపరచవలసిన రుసుము;

(వి) 26వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దర్యాప్తు అధికారి దర్యాప్తును జరుపవలసిన రీతి;

(డబ్ల్యు)26వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఎవరేని వ్యక్తి దర్యాప్తు అధికారిగా నియమించబడుటకు కలిగివుండవలసిన అర్హతలు మరియు అనుభవము;

(ఎక్స్) 51వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద బోర్డు ద్వారా నిర్వహించబడు దత్తకోశము మరియు సమాచార వ్యవస్థ ప్రరూపము మరియు రీతి;

(వై) 52వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) క్రింద ఒక సంస్థ ద్వారా దస్తావేజు పూర్వక రికార్డుల నిర్వహణ;

(జెడ్) 52వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)యొక్క ఖండము (డి) ఉప-ఖండము (ii) క్రింద బోర్డుతో రిజిస్టరు చేయబడవలసి ఉండునట్టి ఏదేని ఇతర విధమైన దస్తావేజులు;

(జెడ్ఎ) వినియమముల ద్వారా కోరబడు లేదా నిర్దిష్టపరచబడునట్టి లేదా వినియమముల ద్వారా నిబంధనకు సంబంధించి చేయబడవలసి ఉండు లేదా ఉండునట్టి ఏదేని ఇతర విషయము.

నియమములు మరియు వినియమములు పార్లమెంటులో ప్రవేశపెట్టుట.

62. ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును అవి చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగ పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు, దాని ప్రతియొక ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములోగాని లేక వెనువెంటనే వచ్చు రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములోగాని చేరియుండవచ్చును. అవి అట్లు ఉంచబడిన అధివేశనము గాని, దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియుటకు పూర్వము ఆ నియమములో లేదా వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము లేదా వినియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము లేదా వినియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును; అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము లేదా వినియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

పరివర్తనకాలిక ఏర్పాట్లు.

63. (1) ఈ చట్టము ప్రారంభమునకు ముందు ఒక చమురు కంపెనీ మరియు మరొక చమురు కంపెనీ మధ్య పెట్రోలియం ఉత్పత్తులు లేదా మౌలిక సదుపాయములను కంపెనీల మధ్య పంచుకొను నిమిత్తము కరారు లేదా కరారులు కుదుర్చుకొనినయెడల, మరియు సదరు కరారులను కేంద్ర ప్రభుత్వము ఆమోదించినపుడు పరివర్తన కాలావధి పాటు అట్టి కరారుల అమలును బోర్డు పర్యవేక్షించవచ్చును.

(2) పరివర్తన కాలావధిలో ప్రస్తుతమున్న సంస్థల చిల్లర విక్రయ నెట్‌వర్కును సంస్థలు అతిక్రమణ చేయకుండా, మోటారు స్పిరిట్ హైస్పీడ్ డీజిలు, ఉన్నత ప్రమాణము కలిగిన కిరోసిన్ చమురు ద్రవీకృత పెట్రోలియం వాయువు మరియు సహజవాయువు కొరకైన సీఎన్‌జీ స్టేషన్లకు డీలరు షిప్పులను, పంపిణీదారుత్వము ఏర్పాటును బోర్డు పర్యవేక్షించవలెను.

**విశదీకరణ-I :** ఈ పరిచ్ఛేదము నిమిత్తము "పరివర్తన కాలావధి" అనగా ఈ చట్టము యొక్క అమలు తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి అని అర్థము.

**విశదీకరణ-II :** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము "మౌలిక సదుపాయములు" అనగా ఓడరేవులు, శుద్ధి కర్మాగారములు టెర్మినళ్లు, డిపోలు మరియు విమానయాన ఇంధన స్టేషనుల వద్ద సదుపాయములు అని అర్థము. వీటిలో హైడ్రాన్టు లైనులు చేరియుండును మరియు సరుకులు ఎక్కించుట మరియు దించుట కూడా ఈ పదపరిధి యందు చేరియుండును.

**విశదీకరణ-III :** ఈ పరిచ్ఛేదము నిమిత్తము "అతిక్రమణ" అను పదపరిధిలో ఒక సంస్థ యొక్క చిల్లర విక్రయ కేంద్రమును మరొకరిచే హస్తగతము చేసుకొనుట చేరియుండును.